



## పుష్పాలదరహో..

### కడియంలో సీజనల్ సందడి

పూల కడియం ఎందుకు అంటారో తెలియాలంటే సరిగ్గా ఇప్పుడే అక్కడకు వెళ్లాలి. ఈ సీజనల్ పుష్పాలకు ఇదే సరైన సమయం. ఏ నర్సరీ చూసినా విరబూసిన సుమాల సొబగులు మనసు దోచేస్తాయి. హరివిల్లు సైతం చిన్నబోయే ఆ అందాలను మీరూ చూసేయండి మరి..

6



# దోపిడీకి..ద్వారం!



కాకినాడ తీరంలో ఓడ

బార్జీని లాక్కెళుతున్న బోటు

## కాకినాడలో కుంభకోణాలు

### అక్రమాలకు ద్వారాలు తెరిచేశారిలా..

| ఏడాది | పోర్టు పేరు | తరలింపు |
|---|---|---|
| 2018-19 | యాంకరేజీ | 16 లక్షల మెట్రిక్ టన్నులు |
| 2019-20 | యాంకరేజీ | 19 లక్షల మెట్రిక్ టన్నులు |
| 2020-21 | యాంకరేజీ | 27 లక్షల మెట్రిక్ టన్నులు |
| 2021-22 | యాంకరేజీ | 29 లక్షల మెట్రిక్ టన్నులు |
| 2022-23 | యాంకరేజీ | 38 లక్షల మెట్రిక్ టన్నులు |
| 2023-24 | యాంకరేజీ | 24 లక్షల మెట్రిక్ టన్నులు |

దోపిడీ ఎంతలా జరిగిందో ఈ ఒక్క టేబుల్ చెప్పేస్తుంది. ఎందుకంటే 2018-19 అంటే గత టీడీపీ ప్రభుత్వంలో కేవలం 16 లక్షల మెట్రిక్ టన్నులే పోర్టు కేంద్రంగా ఎగుమతులు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చూశారా.. ఎగుమతులు అమాంతం పెరిగిపోయాయి.

- నాడు వైసీపీలో అక్రమార్కులు..
- రేషన్ బియ్యం స్మగ్లింగ్
- సీపోర్టులో వాటాల వశం
- రెండు అక్రమాలపై సిట్, సీఐడీ
- ప్రభుత్వం మారి..వెలుగులోకి దందా
- త్వరలో గుట్టువిప్పనున్న సిట్, సీఐడీ
- ఇప్పటికే సీ పోర్టులో దర్యాప్తు
- తాజాగా కలెక్టర్ల సదస్సులో చర్చ

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

కాకినాడ అంటే పెన్షనర్స్ ప్యారడైజ్. ఎన్నో దశాబ్దాల నుంచి ఈ నగరానికి ఆ పేరు ఉంది. కానీ ఇప్పుడు వరుస కుంభకోణాలతో కాకినాడ కాకెక్కిపోతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని నిలువునా దోచేసి కాకినాడను కుంభకోణాల నగరంగా మార్చేశారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు వేల కోట్ల రూపాయల రేషన్ బియ్యం అక్రమ రవాణా.. సీపోర్టులో బెదిరించి కేవీరావు నుంచి వాటాలను బలవంతంగా లాగేసుకున్న వ్యవహారం. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సిట్..సీపోర్టు ప్రధాన వాటాదారుడు కేవీరావు నుంచి వాటాలను కొట్టేసిన వైనంపై సీఐడీని ప్రభుత్వం నియమించింది. కాకినాడతో ముడిపడి ఉన్న ఈ రెండు ఘటనలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. తాజాగా కలెక్టర్ల సదస్సులోను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఈ అంశాలపై చర్చించారు.

### వేల కోట్లు మింగేశారు..

కాకినాడ కేంద్రంగా రేషన్ బియ్యం విదేశాలకు కొన్నేళ్లుగా యథేచ్ఛగా తరలిపోతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమార్కులు మరింత బరితెగించారు. సీఎం జగన్‌కు సన్నిహితుడైన అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి తన సోదరుడు, అనుచరుల ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని రేషన్ బియ్యంతో కలిపి విదేశాలకు ఎగుమతి చేసేవారు. గడచిన ఐదేళ్లు కాకినాడలోని యాంకరేజ్, డీప్‌వాటర్ పోర్టుల నుంచి ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబం, ఆయన అనుచరులు లక్షల టన్నుల రేషన్ బియ్యాన్ని ఓడల్లో తరలించేశారు. రేషన్ బియ్యంతో పాటు పేదలకు రాష్ట్రప్రభుత్వం పౌష్టికాహారం కింద పంపిణీ చేసిన పోర్టిఫైడ్ బియ్యాన్ని సైతం పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేసింది. అక్రమార్కులకు బియ్యం వ్యాపారం రూ.లక్ష పెట్టుబడికి రూ.10లక్షల రాబడి సమకూరింది. వైసీపీ అధికారంలోకి రాకముందు కాకినాడ యాంక రేజ్ పోర్టు నుంచి మాత్రమే విదేశాలకు బియ్యం ఎగు మతి జరిగేది. ఆ సమయంలో 2018-2019లో ఏడాదికి పోర్టు ద్వారా 16 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగు మతి అయ్యేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా ఎగుమతులు రెట్టింపయ్యాయి. అదే సమ యంలో రేషన్ మాఫియా కోరలు చాచింది.అప్పటి సీఎం జగన్‌కు సన్నిహితుడైన కాకినాడ కీలకనేత ద్వారంపూడి తన మాఫియాను రెట్టింపు చేశాడు. దీంతో కాకినాడకు నిత్యం వేల లారీల్లో రేషన్ బియ్యం రహస్యంగా గోదాముల్లో చేరేది. అప్పటి పౌరసరఫరాల సంస్థ సైతం అక్రమార్కులకు సహకరించింది. ఈ విభాగం ద్వారంపూడి తండ్రి చేతుల్లో ఉండేది.అటు రాష్ట్ర మిల్లర్ల సంఘం కూడా సోద రుడి చేతుల్లో ఉంది. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా అనేక పెద్ద మిల్లులకు ఐదేళ్ల పాటు పని భారీగా పెరిగిపో యింది.వచ్చిన లక్షల టన్నుల రేషన్ బియ్యాన్ని సార్టెక్స్ మిల్లుల్లో పాలిష్ చేసి పేర్లు పెట్టి గోనెసంచుల్లో ప్యాకిం గ్‌లు చేసి పోర్టుకు తరలించేవారు.కిలో రూ.10లకు కొనుగోలు చేసి రూ.70 చొప్పున విదేశాలకు ఎగుమతి చేసి కోట్లకు కోట్లు సంపాదించారు. పౌరసరఫ రాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారికంగా చెప్పిన లెక్క ల ప్రకారం వైసీపీ చివరి మూడేళ్లలో పోర్టు నుంచి రూ.48 వేల కోట్ల విలువైన కోటి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు తరలించింది. అంటే రేషన్ మాఫియా ఏ స్థాయిలో వేళ్లూనుకు పోయిందో అర్థం చేసుకోవచ్చు.ద్వారంపూడిసోదరుడు వీరభద్రారెడ్డి, ద్వారంపూడి అనుచరుడు వినోద్ అగర్వాల్ కంపెనీ సరళ, మరో రెండు కంపెనీలు ఐదేళ్లలో ఏకంగా రూ.4,990 కోట్లకుపైగా బియ్యాన్ని విదేశాలకు అమ్మేశాయి.

### జ..గన్ పెట్టి.. వాటాలు కొట్టేశారు..

కాకినాడలో ప్రైవేటు పోర్టు అయిన డీప్ వాటర్ పోర్టులో ప్రధాన వాటాదారుడు కేవీ రావు. ఇతన్ని గన్‌లు పెట్టి బెదిరించి ఏకంగా బలవంతంగా వాటాలు రాయించేసుకున్న వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతోంది.అప్పటి సీఎం జగన్ ఆదేశాలతో టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి ఈ బెదిరింపుల్లో పాల్గొనడం సంచలనం రేపుతోంది.ఈ పోర్టు నిర్వహణ కన్సార్టియంలో కేవీ రావుకు 41.12 శాతం వాటా కింద 2.15 కోట్ల షేర్లు ఉన్నాయి. దీంతో ఈయన సీఎండీగా ఉన్నారు. లాభాల్లో 22 శాతం వాటా కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం చెల్లిస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకినాడ సీపోర్టుపై జగన్ కన్ను పడింది. దీని సంగతి తేల్చడానికి ఎంపీ మిథున్‌రెడ్డిని రంగంలోకి దించారు. ఈయన విజిలెన్స్ అధికారులతో పాటు తమకు అనుకూలమైన సంతానం అనే ఆడిట్ సంస్థను చెన్నై నుంచి రంగంలోకి దించారు. ఈ సంస్థ కొన్ని నెలల పాటు సీపోర్టులో రికార్డుల ఆడిట్ నిర్వహించి పలు లోపాలను సర్కారు పెద్ద సారుకు కావాల్సిన విధంగా గుర్తించింది. అంతర్గత ఆడిట్‌లో కేవీరావు రూ.994కోట్లు ప్రభుత్వానికి ఎగేసినట్టు లెక్కలు సృష్టించారు.ఈ నివేదికను చూపించి కేవీరావు మెడపై కత్తిపెట్టారు.అలా కేవీ రావు 41.12 శాతం వాటా బలవంతంగా లాగేసుకున్నారు.అందులో భాగంగా రూ.2,500 కోట్ల విలువైన తన వాటాకు కేవ లం రూ.494 కోట్లు ఇచ్చి లాగేసుకున్నారని కేవీరావు ఇటీవల సీఐడీకి ఫిర్యాదు చేశారు.ఈ అరాచకం వెనుక ఉన్న విక్రాంత్‌రెడ్డి,విజయసాయిరెడ్డితో పాటు మరో ముగ్గురిపై సీఐడీ కేసు నమోదు చేసింది.అటు 'ఆంధ్ర జ్యోతి' కథనాల నేపథ్యంలో వాటాల అంశంపై దర్యాప్తు చేసి అక్రమార్కులను అరెస్ట్ చేసేందుకు వీలుగా ప్రభు త్వం కదులుతోంది.సీఐడీకి విచారణ బాధ్యత అప్పగిం చడంతో ఇటీవల అధికారులు సీపోర్టుకు వచ్చి తనిఖీలు చేశారు.పూర్తిగా తీగలాగే ప్రయత్నం చేస్తున్నారు.



ఇటీవల పోర్టులో బియ్యం తనిఖీ చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నాదెండ్ల, కలెక్టర్ షాన్‌మోహన్

### ప్రభుత్వం మారింది..పట్టేశారు!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ బియ్యం మాఫియాపై ప్రత్యేక దృష్టిసారించింది. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో స్వయంగా మంత్రి నాదెండ్ల కాకినాడకు వచ్చి పోర్టుతో సహా గోదాములన్నీ ఈ ఏడాది జూలైలో తనిఖీ చేశారు.రూ.157 కోట్ల విలువైన 50,647 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ల్యాబ్‌కు పంపడం ద్వారా 26,488 మెట్రిక్ టన్నులను రేషన్ బియ్యంగా గుర్తించారు.రేషన్ బియ్యం నేరుగా ప్యాకింగ్‌తో పోర్టుకు తరలిపోతుండడంతో కొత్తగా పోర్టు పరిసరాల్లో రేయింబవళ్లు పనిచేసేలా రెండు సమీకృత చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రతి బియ్యం లారీని తనిఖీ చేసి శాంపిళ్లు సేకరించేలా నిఘా పెట్టారు.కానీ రేషన్ మాఫియా ఒత్తిళ్లతో రాత్రివేళ తనిఖీలు నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో స్టెల్లా నౌకలో బియ్యం లోడింగ్ చేస్తుండగా అందులో 640 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్టు కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ గతనెల 27న గుర్తించారు.ఆ తర్వాత 29న పవన్‌కల్యాణ్ కాకినాడ వచ్చి నౌక వద్దకు వెళ్లి రేషన్‌బియ్యం ఉన్న షిప్‌ను సీజ్ చేయాలని ఆదేశించారు.అప్పటి నుంచి కాకినాడలో రేషన్ బియ్యం మాఫియాపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత చర్చ జరిగింది. అదే సమ యంలో ఆంధ్రజ్యోతిలో వరుసగా పలు సంచలనాత్మక కథనాలు రావడంతో బియ్యం మాఫియాను తేల్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ త్వరలో కాకినాడలో దర్యాప్తు చేయనుంది.

## నీటి సంఘాలకు నేడే ఎన్నికలు

- జిల్లాలో 809 టీసీలు, 113 నీటి సంఘాలు
- ఉదయం 8 గంటల నుంచి ప్రాదేశిక సభ్యుల ఎన్నిక
- 3 గంటల నుంచి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ల ఎన్నిక
- 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చిందంటే అన్నీ మారాల్సిందే.. నిబంధనల మేర జరగాల్సిందే..గత ఐదేళ్లు నీటి సంఘాల ఎన్నికల ఊసేలేదు. దీంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైందో లేదో ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. శనివారమే ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలో 809 ప్రాదేశిక సభ్యులు(టీసీ), 113 నీటి సంఘాలు ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 నుంచి 1 గంట వరకూ ప్రాదేశిక సభ్యుల ఎన్నిక జరుగుతుంది.3 గంటల నుంచి 5 గంటల్లోపు నీటి సంఘాల ప్రెసి డెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు.వీరంతా ఈ నెల 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. తర్వాత ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారని.. తేదీ ఇంకా ఖరారు చేయలేదని డీఆర్వో టి.సీతారామమూర్తి తెలిపారు. గోదావరి జిల్లాల్లో నీటి సంఘాల ఎన్నికలకు చాలా ప్రాధాన్యత ఉంది. సర్పంచ్‌లు, ఆయా ప్రాంతాల రాజకీయ పెద్దల నుంచి ఎమ్మెల్యేల వరకూ ఎన్నికల్లో జోక్యం చేసుకుంటారు. సీఎం చంద్రబాబునాయుడు 1997లో నీటి సంఘా లకు అంకురార్పణ చేశారు.1999లో మొదటి ఎన్నికలు జరగ్గా, తర్వాత 2002, 2008, 2015లో జరిగాయి. అందులో 2008లో తప్ప మిగతా మూడు సార్లు చంద్రబాబు సీఎంగా ఉండగానే ఎన్నికలు జరిగాయి. గత వైసీపీ నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు.వీటిని రద్దు చేసే యోచన కూడా చేసినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో నీటిసంఘాలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో ఎన్నికలు జరిగేవి.ప్రస్తుతం జిల్లాల విభజన వల్ల ఏ జిల్లా పరిధిలో ఆ జిల్లాకే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కానీ తూర్పు, మధ్య డెల్టాల ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు కాకినాడ, అమలాపురం పరిధిలో జరగనున్నాయి. పశ్చిమ డెల్టాకు పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో జరగనున్నాయి.ఇక తూర్పుగోదావరి జిల్లాలో 113 నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి.పుష్కర పంపింగ్ స్కీమ్, తొర్రిగడ్డ ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఎన్నికలు ఉంటాయి. మేజర్ ఇరిగేషన్ పరిధిలో 6 నుంచి 12 టీసీ(ప్రాదేశిక కమిటీ)లు ఉంటాయి. మొదట టీసీలను రైతులు ఎన్నుకుంటారు.టీసీ సభ్యులు నీటి సంఘాల ప్రెసిడెంట్, ఇతర కమిటీని ఎన్నుకుంటారు.వీరు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు.ఈ కమిటీలు జిల్లా స్థాయిలో ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారు. జిల్లాలో 18 మండ లాలు ఉన్నప్పటికీ,కొవ్వూరు,రాజమహేంద్రవరం అర్బన్,తాళ్లపూడి,చాగల్లు మండ లాల్లో నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఆయకట్టు లేకపోవడంతో అక్కడ ఎన్నికలు నిర్వహించడంలేదు.మండలాల వారీ తహశీల్దార్,ఇరిగేషన్ ఏఈ ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారు.ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.



## రైతులకు అండగా ఉంటాం : వైసీపీ



కలెక్టరేట్ వద్ద వైసీపీ నాయకుల ధర్నా

రాజమహేంద్రవరం రూరల్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అన్నదాతలకు అండగా వైసీపీ ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలని ,పెట్టుబడిసాయం అందించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు వేణు, తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మె ల్యేలు జక్కంపూడి రాజా, సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, రౌతు సూర్య ప్రకాశరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు , రుడా మాజీ ఛైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి, వైసీపీ సీడబ్ల్యూసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైసీపీ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. తొలుత జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు.

## స్వర్ణ ఆంధ్రకు పునరంకితమవుదాం

### స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రత్యక్ష ప్రసారం వీక్షణ సభలో జేసీ



స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రత్యక్ష ప్రసారం వీక్షణ సభలో జిల్లా అధికారుల ప్రతిజ్ఞ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర సాంకేతికత అభివృద్ధిలో మనందరం పునరంకితమవుదామని జేసీ ఎస్ . చిన్నరాముడు అన్నారు. ఆనం కళాకేంద్రంలో శుక్రవారం జరిగిన స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ప్రత్యక్ష ప్రసారంను జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. స్వర్ణఆంధ్ర విజన్ 2047ను లాంఛనంగా విజయవాడలో సీఎం చంద్రబాబు నిర్వహించారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా పేదరిక నిర్మూలన ,ఉపాధి కల్పన నైపుణ్యం అండ్ మానవ వనరుల అభివృద్ధి ఇంటింటికి నీటి భద్రత రైతు -వ్యవసాయ సాంకేతికత, ప్రపంచ స్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి, ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన , సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర సాధన అన్ని దశల్లో జరగాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఎస్.భాస్కర్ రెడ్డి,ఇతర జిల్లా అధికారులు, అంగన్వాడి సూపర్ వైజర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు.. పండగ రావాలి

- సంక్రాంతికి పనులన్నీ పూర్తికావాలి
- ధవళేశ్వరంలో సీఎన్‌జీ మదర్ స్టేషన్
- జిల్లాలో 109 ముద్రా లోన్లు
- 258 ఓడీఎఫ్ గ్రామాలే లక్ష్యం
- కలెక్టర్లతో చర్చించారు.. ప్లానింగ్ ఇచ్చారు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కలెక్టర్ల మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలు అమలుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అవన్నీ త్వరగా పూర్తికావాలని ఇటీవల జరిగిన కలెక్టర్ల మీటింగ్‌లో సీఎం చంద్రబాబు ఆదేశించారు. పల్లె పండగలో జిల్లాలో 651 పనులు శాంక్షన్ కాగా 636 గ్రౌండ్ అయినట్టు అధికార రికార్డులు చెబుతున్నాయి. ఇది 97.70 శాతం. ఇంత వరకూ 11 పనులు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ పూర్తి చేసి సంక్రాంతికి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ల మీటింగ్‌లో సీఎం చంద్రబాబు ఆదేశించారు. జిల్లాలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద గ్రామీణాభివృద్ధికి వచ్చే మార్చి 31వ తేదీకి రూ.49 లక్షల వరకూ పనులు చేయవలసి ఉంది. ఒక్కొక్కరికీ 41.79 పనిదినాలు ఇవ్వనున్నారు. జిల్లాలో ఎస్‌డబ్ల్యూపీసీలు మొత్తం 270 ఉన్నాయి. పూర్తిగా పనిచేసేవి 141 . తాత్కాలికంగా పనిచేసేవి 96 ఉన్నాయి.అసలు పని చేయనివి 33 ఉన్నాయి.వీటి నిర్వహణకు 1669 మంది గ్రీన్ అంబాసిడర్స్ (క్లాప్ మిత్ర) కావలసి ఉండగా 1283 మంది పని చేస్తున్నారు.జనవరి ఒకటో తేదీకి మొత్తం సెంటర్లు పనిచేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. మార్చి 31వ తేదీ నాటికి పూర్తిగా పనిచేయవలసి ఉంది. గ్రీన్ అంబాసిడర్లు ఇంటింట చెత్త(గార్బేజి) సేకరణ చేయాలి. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వచ్చే మార్చి 31కి మెటీరియల్ ఎక్స్‌పెండీచర్ కింద రూ 81.71 కోట్లు అంచనా వేశారు. జిల్లాలో పశువులు షెడ్లు 676 శాంక్షన్ చేశారు. అందులో 567 గ్రౌండ్ అయ్యాయి. 33 పూర్తి చేశారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలో 180 పనులు ఉన్నాయి.వాటికి రూ.1747.18 లక్షలు వ్యయ అంచనా వేశారు.బహిరంగ మల విసర్జన లేని (ఓడీఎఫ్- ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ) జిల్లాలో 258 గ్రామాలు ఉండాలనేది లక్ష్యం. 55 గ్రామాలు మోడల్ విలేజిగా ఉన్నాయి.మిగతావన్నీ ఓడీఎఫ్‌గా ప్రకటించాల్సి ఉంది. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (సీఎస్‌సీ)లు 119 నిర్మాణానికి టెండర్లు పిల వాల్సి ఉంది. ప్రస్తుతం నాలుగు ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయి. కల్వచర్లలోని ఇండస్ట్రియల్ పార్కు రోడ్డు నిర్మాణానికి 1.12 ఎకరాల స్థలం సేకరించాల్సి ఉంది. జిల్లాలో 22ఎ కింద మినహాయింపు పొందడానికి 942 ఎకరాల భూమికి సంబంధించి ప్రాసెస్ చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో ఫర్నిచర్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ పనులు రూ.14.98 కోట్లతో జరుగుతున్నాయి. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం కింద 78,549 దరఖాస్తులు వచ్చాయి. మొదటి దశ కింద 71,645 వెరిఫికేషన్ చేశారు. రెండో దశ కింద 18,853 , మూడో దశ కింద 3851 పరిశీలించారు.1188 మందికి బేసిక్ ట్రైనింగ్ ఇచ్చారు.444మందికి లోన్లు శాంక్షన్ చేసి, 298 మందికి ఇప్పటికే ఇచ్చారు. వడిశలేరులో రూ.84 లక్షలతో ఒక ప్రాజెక్టు శాంక్షన్ చేశారు.జిల్లాలో 2024-25కి 109 ముద్రా లోన్లు ఇవ్వనున్నారు. వాటి విలువ 54.50 లక్షలు. ఇప్పటికే రూ.2.5 లక్షలతో ఐదుగురికి రుణాలు ఇచ్చారు. రాజమండ్రిలో వైట్‌వుడ్ బర్డ్ క్రాఫ్ట్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ రియల్‌టైమ్ గవర్నెన్స్ (డీఆర్‌టీజీ) జిల్లాలో 80శాతం పూర్తయింది. ఫిబ్రవరికి మొత్తం పూర్తి చేసే టార్గెట్ పెట్టారు. జిల్లాలో గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ధవళేశ్వరంలో సీఎన్‌జీ మదర్ స్టేషన్ నిర్మాణానికి 1.15 ఎకరాల భూమికి విలువ కట్టి కలెక్టర్ సీసీఎల్‌ఎకు ప్రతిపాదన పంపించారు. బొమ్మూరులో సీఎన్‌జీ ఆన్‌లైన్ స్టేషన్ కోసం 22 సెంట్ల స్థలం పరిశీలనలో ఉంది. పీఎం సూర్యఘర్ యోజన కింద 50,094 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 9660 దరఖాస్తులు వచ్చాయి. 246 ఇనస్టలేషన్ అయ్యాయి.జిల్లాలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్ 5021.33 ఎకరాలు ఉంది.ఎండోమెంట్‌కు సంబంధించి 427.26 ఎకరాల విషయంలో 27 కేసులున్నాయి.



# పచ్చని మణిహారం.. కడియం!



లక్షా 30వేల విలువచేసే రావిచెట్టు

**సుమారు ఐదు వేల ఎకరాల్లో 1,600 పైగా నర్సరీలు**

**15 వేల రకాల పండ్ల, పూల మొక్కలు.. వేలాది మందికి ఉపాధి**

ఎటు చూసినా పచ్చని తివాచీలా పరుచుకున్న పసిడికాంతుల అందాలు.. ఏ వైపు చూసినా చిరుగాలులు వీచే మొక్కలు.. మరోవైపు అందాలు విరబూస్తూ ముద్దులొలికే పూల రమణీయతల కలబోత కడియం. దేశంలో ఏ ప్రాంతంలో ఉన్న చెట్టైనా, నీడనిచ్చే ప్లాంటైనా, చిన్నారులు ఆడుకునే, పెద్దలు సేదతీరే పార్కుల్లో ఉన్న హోయలొలికే, విరబూసే మొక్కలు అయినా టక్కున గుర్తుకువచ్చేది కడియం నర్సరీలే. ఎందుకంటే ఏటా 90 శాతం ఎగుమతులు ఇక్కడి నుంచే ఉంటాయి.



(ఆంధ్రజ్యోతి- కడియం)

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం అంటే తెలియని వారుండరు. ఇక్కడ కడియపులంకలో నర్సరీలు తొలుత మొదలై, తర్వాత కడియం, వీరవరం, దామిరెడ్డిపల్లి, మురమండ, జేగురుపాడు, మాధవరాయుడుపాలెం, కడియపుసావరం, పొట్టిలంక, వేమగిరి గ్రామాలతో పాటు రాజానగరం, గండేపల్లి, ఆలమూరు, మండపేట మండలాల్లోని కొన్ని గ్రామాల్లో నర్సరీలు విస్తరించి ఉన్నాయి. ఒక్క కడియం మండలంలోనే 5 వేల ఎకరాల్లో సుమారు 1,600 పైగా నర్సరీలు విస్తరించి ఉన్నాయి.

### జూన్ నుంచి క్రయవిక్రయాలు

ప్రతి ఏడాది తొలకరి చినుకులు పడగానే మొక్కల సీజన్ ప్రారంభమవుతుంది. మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిసా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, పాండిచ్చేరి, న్యూఢిల్లీ, బోపాల్, గుజరాత్ తదితర రాష్ట్రాలకు ఈ ప్రాంతం నుంచి అక్టోబరు నెల వరకు రోజుకు సుమారు 50 నుంచి 100 లారీలు, మిగతా నెలల్లో రోజుకు సుమారు 20 లారీల మొక్కలు ఎగుమతి అవుతుంటాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మాత్రం మొక్కలు అమ్మకాలు పెద్దగా ఉండవు.

### ● రూ. 10 మొక్క నుంచి...

కడియం ప్రాంత నర్సరీలో రూ.10 కరివేపాకు మొక్క నుంచి రూ.వెయ్యి వరకు రకరకాల మొక్కలు లభ్యమవుతాయి. అలాగే రూ.2 వేల నుంచి రూ.15 వేల విలువచేసే మొక్కలతోపాటు మల్టీ పైకస్ (లక్షల రూపాయల విలువ చేసే మొక్కలు) కూడా లభిస్తాయి. ఇండోర్, ఔట్‌డోర్, పామ్స్, ఎవెన్యూ, ఆర్నమెంటల్, సెమిషేడ్, ఆక్వాటిక్ ప్లాంట్స్, కాక్టస్ ఫ్యామిలీ, జేడ్ ఫ్యామిలీ, ప్రోపరీస్, హెడ్జింగ్ ప్లాంట్స్ ఇలా వివిధ రకాలకు చెందిన మొక్కలు వాటిలో రకాలు, వాటిలో రంగులు ఇలా సుమారు 15 వేల రకాలు కడియం నర్సరీల్లోనే లభిస్తాయి. లిల్లీ, మందార, మల్లె, చామంతి, విరజాజి వంటి పూల రకాలు, మామిడి, సపోటా, బత్తాయి, నారింజ, నిమ్మ, దానిమ్మ, కొబ్బరి, వంటి పండ్ల రకాలు, ఆగ్లోనిమా, స్పైడర్ లిల్లీ, ట్రావెలర్ ఫామ్స్, రాయల్‌పామ్, పాక్స్‌టైల్ ఫామ్, టెర్మినేలియా గ్రీన్, వైట్, బోగన్‌విలియా వైట్, రెడ్, మల్టి కలర్ వంటి రకాల మొక్కలు ఈ ప్రాంతంలోనే లభ్యమవుతాయి.



### ● నర్సరీ రంగమే ఆధారం..

నర్సరీ రంగాన్ని ఆధారం చేసుకుని మొక్కల రవాణా చేసే లారీల యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు, నర్సరీలో మొక్కల ఎగుమతి చేసే కార్మికులు, మొక్కల ప్యాకింగ్, నర్సరీల్లో కలుపుతీత, నీరు పెట్టడం వంటి పనులు చేసే మహిళా కూలీలు ఇలా అనేకమంది ఉపాధి పొందుతున్నారు.



# పుష్పాలదరహో..

**పూల కడియంలో పురివిప్పి నాట్యంచేస్తున్న సీజనల్ పుష్పాలు**

కడియం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శీతగాలి తగలగానే రంగురంగుల పూలు, అందమైన హోయలు ఒలకబోస్తూ కనువిందు చేసే సుందర దృశ్యాలకు నెలవుగా మారింది పూల కడియం. శీతాకాలం రాగానే ఇక్కడుండే ప్రతీ మొక్క పూలతో పలకరించి పులకరిస్తోంది. వందలాది రకాల పూల మొక్కలు వివిధ రంగుల్లో విరబూస్తూ కాంతులీనుతాయి. సరికొత్త రకాల పూల సుగంధ పరిమళాలు వెదజల్లుతూ పర్యాటకులను మంత్ర ముగ్ధులను చేస్తాయి. మంచుబిందువు పడగానే ఆకులే పుష్పాలుగా మారే పాయించిటియాలు, అరచేతి పరిమాణంలో విచ్చుకుని ఔరా అనిపించే గ్లాడియేటర్‌లు, పాము పడగలా గాలికి స్వైర విహారం చేసే స్వాతోఫైలం, ఆంథోరియం పూల మొక్కలు మేరీగోల్డ్ బంతిపూలు, మినీ ఆస్టర్స్, బిగోనియాలు, వింకారోజియా, సాల్వియా, దయంతస్, డాలియాలు, లింక్‌రోజ్, జనీయా, ఆర్కిడ్స్ వంటి కోకొల్లలు మొక్కలు అందంగా విచ్చుకుని చూపరులను ఆకట్టుకుంటాయి. శీతాకాలం రాగానే కడియం పరిసర ప్రాంతాల్లో ఎటుచూసినా చక్కగా విచ్చుకున్న పూలమొక్కలు, గుంపులు గుంపులుగా అందంగా దర్శనమిస్తాయి. మనం ఒకటి, రెండు రకాల మొక్కలు చూస్తేనే అబ్బుర పడిపోతాం. అలాంటిది వందలాది రకాల మొక్కలు లక్షల సంఖ్యలో కొలువుతీరి కబుర్లాడుకుంటుంటే చూడ తరమా. అందుకే ధనుర్మాసం వచ్చిందంటే కడియం నర్సరీలన్నీ పర్యాటకులు, వనప్రియుల రాకతో కళకళలాడుతుంటుంది. దానికితోడు ఈ సీజనల్ పుష్పాల రాక కాలంలోనే క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వంటి పండుగలు రావడంతో కడియం నర్సరీలు పర్యాటకులతో కళకళలాడుతుంటాయి.



నర్సరీ రైతులు అక్టోబరు మాసం నుంచే ఈ సీజనల్ పుష్పాల మొక్కల తయారీలో నిమగ్నమవుతారు. మొక్కల తయారీతోపాటు వీటిని ఒకే క్రమంలో ఉంచి చూడముచ్చటగా తీర్చిదిద్దుతారు. ఇలా ఈ కాలంలో సీజనల్ పుష్పాలదే ప్రత్యేక స్థానంగా చెప్పవచ్చు.

# రైల్వే కోర్టు పునఃప్రారంభం

- తొలి రోజు.. 666 కేసుల్లో తీర్పు
- తీరిన ఆరేళ్ల అవస్థలు
- నెలకోసారి ఇక్కడే విచారణ



కోర్టు ప్రాంగణంలో మొక్క నాటుతున్న మేజిస్ట్రేటు ఆర్‌వీ శర్మ

రాజమహేంద్రవరం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): రైల్వే కేసుల్లో పోలీసులకు ఆరేళ్ల అవస్థలు గట్టెక్కాయి. రైల్వే క్యాంపు కోర్టును శుక్రవారం ఏడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్(రైల్వేకోర్టు) ఆర్‌వీ శర్మ పునఃప్రారంభించారు. రైల్వే నేరాలకు సంబంధించి రైల్వే రక్షకదళం(ఆర్పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) కేసులు బనాయిస్తుంటారు. వీటిని రైల్వేకోర్టులో విచారిస్తారు. రాజమహేంద్ర వరంలో రైల్వే క్యాంపు కోర్టు నిర్వహించి కేసులను విచారించడం జరిగేది. కానీ ఆరేళ్ల కిందట ఈ కోర్టును మూసేశారు. తర్వాత కరోనా విపత్తు రావడంతో కోర్టు నిర్వహణను పక్కన పెట్టేశారు. అప్పటి నుంచి ఇక్కడ నమోదు చేసిన కేసుల విచారణ విజయవాడ రైల్వేకోర్టులో చేపడుతున్నారు. దీంతో కేసుల విచారణలో జాప్యం చోటుచేసుకోగా.. కేసులసంఖ్య పేరుకుపోతూ ఉండేది. దీంతో రాజమహేంద్రవరంలోని రైల్వే క్యాంపు కోర్టును శుక్రవారం పునరుద్ధరించారు. సీనియర్ పీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కోర్టు ఆవరణలో మొక్కను నాటారు. తొలి రోజున నోపార్కింగ్, దివ్యాంగులకు, మహిళలకు ఉద్దేశించిన బోగీల్లో ఇతరులు ప్రయాణించడం, రైళ్లలో పొగతాగడం తదితర రైల్వే చట్టాలకు సంబంధించిన 666 కేసుల్లో తీర్పునిచ్చారు. నేరస్థులకు రూ.2.60లక్షల జరిమానాలు విధించారు. ప్రస్తుతం ఈ క్యాంపు కోర్టును నెలకోసారి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ ఎంఎస్ చౌహాన్, రైల్వే సీనియర్ పీపీ టి.మురళి, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.సైదయ్య, జీఆర్పీ ఇన్ స్పెక్టర్ పి.శ్రీనివాస్, సీటీఐ చంద్రమౌళి పాల్గొన్నారు.

# భగవంతుడిని పూజించడమంటే.. సేవ చేయడమే!

**ఆత్మీయ సమావేశంలో చిన జీయర్‌స్వామి**

రాజమహేంద్రవరంకల్చరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): భగవంతుడిని పూజించడమంటే.. ఈ విశ్వంలో ఉన్న అన్ని జీవులు, ప్రకృతికి సేవ చేయడమేనని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. గౌతమి ఘాట్‌వద్ద రంగధామం క్షేత్రం వికాస తరంగిణి ఆత్మీయ సమావేశంలో ఆయన అనుగ్రహ భాషణం చేశారు. మానవ కుటుంబ జీవనానికి మూలం మహిళలు.. దేశ భవిష్యత్‌కు ఆయువు పట్టు పిల్లలు.. దేశానికి కవచం యువత అన్నారు. ప్రజ్ఞ వికాస్,ఆరోగ్య వికాస్, యువ వికాస్, సంస్కార వికాస్ అను విభాగాల్లో సేవలందించాలన్నారు. ఆవులు,భూమికి, మానవ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయన్నారు. పండ్లు,పూలు కాచే మొక్కలను నాటి ఆరోగ్య సమాజాన్ని నిర్మాణం చేయాలని దిశా నిర్దేశం చేశారు. అహోబిల రామానుజ జీయర్ స్వామి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోనే చిన్న జీయర్‌స్వామి వికాస తరంగిణి ప్రారంభించా రన్నారు. రాజమహేంద్రవరాన్ని కేంద్రంగా చేసుకుని తూర్పుగోదావరి జిల్లాలో జీయర్ స్వా మి అనుయాయులుగా చక్కని సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ యువ వికాస్ సమన్వయకర్త అలి కాని సత్య శివకుమార్ మాట్లాడుతూ 2025-26సంవత్సరానికిగాను సేవా రుచి కలిగిన ప్రతిఒక్కరూ 85200 34741, 9989032311 ఫోన్ నెంబర్లలో సంప్రదించి దరఖాస్తు పొందవచ్చన్నారు. వికాస తరంగిణిలో సేవ చేసేందుకు 10 గ్రామాల నుంచి విచ్చేసిన సభ్యులను అభినందించారు.



శ్రీరంగధామం క్షేత్రంలో మాట్లాడుతున్న చిన జీయర్ స్వామి

# ఎన్నేళ్లు పడుతుందో?







- నత్తనడకన పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ
- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యువల్‌గానే దస్త్రాల నిర్వహణ
- అక్రమాల అడ్డుకట్టకు డిజిటలైజేషన్ చేయాలని కేంద్రం నిర్ణయం
- ఆన్‌లైన్ పూర్తయితే ఎన్నో సమస్యలకు పరిష్కారం
- సహకార శాఖాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో జాప్యం

కాకినాడరూరల్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్)లో డాక్యుమెంట్ల కంప్యూటరీకరణ నత్తనడకన సాగుతోంది.ఈ ప్రక్రియ ప్రారంభించి నాలుగు నెలలు గడుస్తున్నా పూర్తికాలేదు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే జాప్యానికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### అక్రమాలు బయటపడతాయనేనా?

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 298 పీఏసీఎస్‌లుండగా, వాటిలో 2.50లక్షల మంది సభ్యులున్నారు. వాటన్నింటినీ కంప్యూటరీకరణ చేయాలని దానికి సంబంధించిన ప్రక్రియను ఆగస్టులోనే ప్రారంభించారు. ఇప్పటికీ 15 పీఏసీఎస్‌ల్లో కంప్యూటరీకరణ నేటికీ పూర్తికాని పరిస్థితి. కంప్యూటరీకరణ నత్తనడకన సాగుతోంది. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయితే తమఅక్రమాలు బయటపడతాయనే భయంతోనే కొన్నిచోట్ల పీఏసీఎస్‌ల్లో కంప్యూటరీకరణను ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

### గతేడాదే మొదలు..

మొదటిగా ఈప్రక్రియను గతేడాది జూన్ 30లోపు, రెండోసారి ఈఏడాది అక్టోబరు 2లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించగా అప్పటికీ పూర్తి కాకపోవడంతో ఆ నెలాఖరు నాటికి కంప్యూటరీకరణను పూర్తిచేయాలని ఆదేశించారు. అయినా పూర్తికాలేదు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలన్నింటిలోనూ మాన్యువల్‌గానే దస్త్రాలు నిర్వహిస్తున్నారు. వాటిలో రుణాల మంజూరు నుంచి రికవరీ వరకూ అన్నీ సర్దుబాట్లతోనే సరిపెడుతున్నారు. ఈ క్రమంలో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకే లావాదేవీలను డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### పూర్తయితే రైతులకు మేలు

రుణాలు తీసుకున్న రైతులు చెల్లించిన వాయిదాలు, వడ్డీకి సంబంధించిన వివరాలు కావాలంటే రికార్డులన్నీ తిరగేయాల్సి వస్తోంది. ముఖ్యంగా భూముల వివరాలు, ఆధార్‌తో అనుసంధానం చేయడంతో సబ్సిడీ నేరుగా ఖాతాలోకి జమ అవుతుంది. దస్త్రాల్లో మాదిరిగా కొట్టివేతలకు అవకాశం లేకపోవడంతో సిబ్బంది అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అది నీరుగారిపోయింది. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం డిజిటలైజేషన్ ద్వారా రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టింది.

### రూ.100కోట్ల వరకూ లోన్ల రికవరీ కాలేదు

కాకినాడ జిల్లాలో 72 పీఏసీఎస్‌లుండగా వాటిలో 80,484 మంది సభ్యులున్నారు వాటిలోని 9 పీఏసీఎస్‌ల్లో కంప్యూటరీకరణ ఇప్పటివరకూ జరగలేదు. జిల్లాలోని గండేపల్లి, లంపకలోవ, జగ్గంపేట, కిర్లంపూడి తదితర పీఏసీఎస్‌ల్లో జరిగిన అవకతవకల కారణంగా రూ.100కోట్ల వరకూ లోన్ల రికవరీ కాకపోవడం కంప్యూటరీకరణ జరిగితే వారు చేసిన అక్రమాలు, లోపాలు బయటకు వస్తాయని కావాలనే పైన పేర్కొన్న పీఏసీఎస్‌ల్లో కంప్యూటరీకరణను ముందుకు సాగనీయడం లేదని సమాచారం. ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి ఏదైనా కార్యక్రమం చేద్దామంటే కంప్యూటరీకరణ పూర్తి కాకపోవడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయి.

### సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం

పీఏసీఎస్‌ల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతోంది. కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఈ ప్రక్రియ కొన్ని సంఘాల్లో ఆలస్యమవుతోంది. త్వరలో పూర్తవుతుంది.

-జి.వెంకటకృష్ణ, డీసీవో, కాకినాడ

# గోదారిలో ఇసుక తోడేళ్లు

- బ్రిడ్జిల చెంత ఇసుక తవ్వుతున్న రెండు బోట్లు సీజ్
- ఇసుక ఓవర్‌లోడ్‌తో 5 లారీలకు అపరాధ రుసుం

కొవ్వూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా గోదావరి వంతెనల మధ్యలో ఇసుక తవ్వకాలు జరుపుతున్న 2 బోట్లను టాస్క్‌ఫోర్సు అధికారులు సీజ్‌చేసి కేసు నమోదుచేశారు. కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జి, హేవలాక్ బ్రిడ్జి (పాత రైలువంతెన)లవద్ద శుక్రవారం టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ జి.పరమేష్, ఏజీఆర్‌బీ ఏఈ జి.మణికంఠరాజు, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ శైలజ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బ్రిడ్జిల మధ్య 300మీటర్ల దూరంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్న రెండు బోట్లను సీజ్ చేశారు. ఏజీఆర్‌బీ ఏఈ జి.మణికంఠరాజు ఫిర్యాదు మేరకు బోటు యజమానులపై పట్టణ ఎస్‌ఐ జగన్మోహనరావు కేసు నమోదు చేశారు. ఇటీవల రాజమహేంద్ర వరం, కొవ్వూరు వైపు 20బోట్లను సీజ్‌చేసి బోటు యజమానులపై కేసు నమోదు చేశారు. ఇక నుంచి అలా చేస్తే కఠినచర్యలు ఉంటాయని జేసీ హెచ్చరించినా బోటు యజమానుల్లో మాత్రం మార్పురాలేదు. బ్రిడ్జిల మధ్య యథేచ్ఛగా తవ్వేస్తున్నారు.



నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జిల వద్ద ఇసుక తవ్వకాలు జరుపుతున్న బోట్లను సీజ్‌చేసిన టాస్క్‌ఫోర్సు అధికారులు

### 5 లారీలకు రూ.72,374 ఫైన్

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఓవర్ లోడ్ వేసుకుని ఇసుక రవాణా చేస్తున్న 5 లారీలకు టాస్క్‌ఫోర్సు బృందం రూ.72,374లు అపరాధ రుసుములు విధించారు. కొవ్వూరు పట్టణం వాడపల్లి రోడ్‌లో ఎరినమ్మ ఇసుక ర్యాంపు వద్ద శుక్రవారం కొవ్వూరు సబ్ డివిజన్ శాండ్ టాస్క్‌ఫోర్సు బృందం కొవ్వూరు ఎంవీఐ కె. శివప్రసాద్, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, టాస్క్‌ఫోర్సు ఏఎస్‌ఐ జి.శ్రీనివాస్ ఇసుక లారీలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అదనపు లోడ్ చేసుకున్న 5 లారీలను గుర్తించి అపరాద రుసుములు విధించినట్లు టాస్క్‌ఫోర్సు అధికారులు తెలిపారు.





ఓవర్‌లోడ్ ఇసుక లారీని పట్టుకున్న మైనింగ్ టీఏ శైలజ, ఏఎస్ఐ శ్రీనివాస్

# జైలులో పరిచయాలు.. దొంగతనాలకు వ్యూహరచనలు!

**అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్టు**

**రూ.24.65 లక్షల విలువైన వెండి, బంగారు ఆభరణాలు స్వాధీనం**

**కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు వెల్లడి**

**పోలీసు అధికారులకు రివార్డులు**



దొంగల ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న వెండి, బంగారు ఆభరణాలను చూపిస్తున్న కోనసీమ జిల్లా ఎస్పీ, రివార్డు అందజేస్తున్న దృశ్యాలు

అమలాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలకు లోనై చిన్నతనం నుంచి చిన్న చిన్న చోరీలతో ప్రస్థానం ప్రారంభించిన దొంగలు అంతర్ జిల్లా స్థాయిలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో నేరాలకు పాల్పడిన ముగ్గురు సభ్యుల దొంగల ముఠాను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు శుక్రవారం సాయంత్రం అమలాపురంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 13 కేసులకు సంబంధించి రూ.24.65 లక్షల విలువైన 311 గ్రాముల బంగారం, 3,200 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అమలాపురం రూరల్ మండలం బిందాడగరువుకు చెందిన మండేల నాగబాబు అలియాస్ బాబీ, ఐ.పోలవరం మండలం మురమళ్లకు చెందిన దొమ్మేటి కిశోర్, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన ముత్యాల పెద్దిరాజు అలియాస్ వీర్రాజు అనే ముగ్గురు ముఠాగా ఏర్పడ్డారు. వారు కోనసీమ జిల్లా పరిధిలో 11 పోలీసుస్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. పశ్చిమ గోదావరిలో ఒకటి, కాకినాడ జిల్లాలో ఒక కేసు వెరసి 13 కేసుల్లో వారిని అరెస్టు చేశారు. ముఖ్యంగా ఆత్రేయపురం పోలీసుస్టేషన్ పరిధిలో 2 కేసులు, అలమూరు స్టేషన్ పరిధిలో 2, అంగరలో 1, అంబాజీపేట 1, అమలాపురం టౌన్ 1, సఖినేటిపల్లి 1, కొత్తపేట 1, ఉన్నవరం 1, కాకినాడ జిల్లా పరిధిలోని గొల్లప్రోలు పోలీసుస్టేషన్ పరిధిలో 1, పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట పోలీసుస్టేషన్ పరిధిలో ఒక కేసుల్లో వారిని అరెస్టు చేసినట్టు ఎస్పీ తెలిపారు. వారి నుంచి బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒకరైన మండేల నాగబాబురావు చిన్నతనం నుంచి వ్యసనాలకు లోనై దొంగతనాలకు పాల్పడడం ద్వారా అంతర్ జిల్లాల స్థాయిలో దొంగతనాలకు పాల్పడుతున్నట్టు ఎస్పీ తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రంలోఅతడిపై 40కు పైగా దొంగతనం కేసులు ఉన్నట్టు చెప్పారు. కేసులో మరో నిందితుడైన ముత్యాలపల్లి పెద్దిరాజు దొంగనోట్ల చెలామణి విషయంలో నర్సాపురం పోలీసుస్టేషన్‌లో అరెస్టు అయి 23 రోజులు జైలులో ఉండి జైలులోనే వీరిద్దరు పరిచయం అయినట్టు తెలిపారు. బొద్దు కిశోర్ అనే నిందితుడు ఆసరవరంలో ఆనిత అనే అమ్మాయిని కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడు. వారి ముగ్గురు జైలులో పరిచయమై వరుస దొంగతనాలకు వ్యూహరచనలు చేసుకున్నట్టు చెప్పారు. ఈ చోరీ కేసులను చేధించడంలో విశేషంగా కృషి చేసిన ఏఎస్పీ ఆర్.గోవిందరావు, రావులపాలెం సీఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ రాము, క్రైమ్‌పార్టీ ఇన్‌చార్జి సీఐ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది విశేష కృషి చేసి నిందితులను లొల్ల లాకుల వద్ద అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ కేసులో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందికి ఎస్పీ రివార్డులను అందజేశారు. సమావేశంలో కొత్తపేట డీఎస్పీ గోవిందరావు, రావులపాలెం సీఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ రాము ఉన్నారు.

# దొంగనోట్ల ముఠా అరెస్ట్

**పోలీసులు అదుపులో 12 మంది సభ్యులు**

**రూ.లక్షా 33వేల విలువైన నోట్లు, ముద్రణ పరికరాలు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన కోనసీమ జిల్లా ఎస్పీ**



దొంగనోట్ల ముఠా వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణారావు



స్వాధీనం చేసుకున్న దొంగనోట్ల ముద్రణ పరికరాలు

అమలాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొంత కాలంగా దొంగనోట్లు భారీగా ముద్రిస్తూ చెలామణి చేస్తున్న పన్నెండు మంది సభ్యుల దొంగ నోట్ల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు శుక్రవారం సాయంత్రం అమలాపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. దొంగల నోట్ల ముఠా నుంచి రూ.లక్షా 33వేల విలువైన దొంగనోట్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు దొంగ నోట్ల తయారీకి ఉపయోగించే సాంకేతిక పరికరాలు, యంత్ర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజోలు కేంద్రంగా దొంగనోట్ల ముఠా నకిలీ నోట్లను చెలామణి చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. తాటిపాక మఠం ప్రాంతానికి చెందిన కోళ్ల వీరవెంకట సత్యనారాయణ అనే పాస్టర్ యాక్సిస్ బ్యాంకు డిపాజిట్ మెషిన్‌లో రూ.500 నోట్లు 100 అంటే రూ.50వేలను డిపాజిట్ చేశారు. అయితే ఆ డిపాజిట్ సొమ్ము అంతా దొంగ నోట్లగా గుర్తించిన యాక్సిస్ బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 30వ తేదీన నమోదైన కేసుపై రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్, ఎస్ఐ బి.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా పాస్టర్ కోళ్ల సత్యనారాయణను విచారించగా దొంగనోట్ల ముఠా గుట్టు రట్టు అవడంతో ఈ మొత్తం ముఠా నెట్‌వర్క్‌ను చేధించారు. నకిలీ కరెన్సీ రాకెట్‌ను నడిపించడంలో వివిధ పాత్రలు పోషించిన 12 మందిని ఈ కేసులో అరెస్టు చేశారు. నకిలీ కరెన్సీ నోట్ల మూలాన్ని షేక్ మస్తాన్ నిర్వహిస్తున్న హనుమాన్ జంక్షన్ మండలం వీరవల్లి గ్రామంలోని ఎస్ఎంఎస్ ఇంటర్‌ప్రైజెస్ ద్వారా గుర్తించారు. నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించడం, ఏజెంట్ల ద్వారా చెలామణి చేయడంలో వీరిపాత్ర కీలకంగా ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. ఈ 12 మందితో పాటు మరికొంత మంది ప్రమేయం ఉన్నట్టు తేలిందని వారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. పాస్టర్ సత్యనారాయణ ఆనసర్తికి చెందిన సత్తి వీరభాయరెడ్డితో ఏర్పడుముక్కున పరిచయం ద్వారా నకిలీ నోట్లు చెలామణి జరుగుతున్నట్టు తెలిపారు. రామవరెడ్డి ఏజెంట్లు మారయ్య, గోపీలను షేక్ మస్తాన్ నిర్వహిస్తున్న ఎస్ఎం ఎస్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నోట్లను పొందారు.

**అరెస్టయిన వారు...**

ఈ కేసులో కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాకకు చెందిన కోళ్ల వీరవెంకటసత్యనారాయణ (58), ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన పోశర్లపూడి వెంకటసత్యనారాయణ అలియాస్ సతీష్ (42), రావులపాలెం మండలం వెదూరుకు చెందిన వట్టపాలు మారయ్య (36), రామచంద్రపురం పట్టణానికి చెందిన ఉత్తరాల హరిపోపార్థావు (40),మాగంటి గోపి (33), కపిలేశ్వరపురం మండలం శ్రీరామపురానికి చెందిన బొక్కా శ్రీనివాస్ (40), తూర్పు గోదావరి జిల్లా ఆనపర్తికి చెందిన సత్తి వీరభాయ అలియాస్ రెడ్డి (67), కడియం మండలం వేమగిరికి చెందిన తుంపర దుర్గాప్రసాద్ (30), హనుమాన్ జంక్షన్ సమీపంలోని గన్నవరం మండలానికి చెందిన షేక్ మస్తాన్ అలియాస్ వర్మ (42), కృష్ణా జిల్లా వీరవల్లికి చెందిన షేక్ హపీస్ (33), కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం బొడ్డువెంకటాయపాలెనికి చెందిన కామేశ్వరరావు (40), పెదపూడికి చెందిన సుబ్బయ్య (42)ను అరెస్టు చేశారు.

**అధికారులకు అభినందన**

కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన కొత్తపేట డీఎస్పీ గోవిందరావు, సీఐ టీవీ నరేష్‌కుమార్, ఎస్ఐ బి.రాజేష్‌కుమార్, జిల్లా క్రైమ్ టీమ్ ఇన్‌చార్జి ప్రశాంత్‌కుమార్‌లతో పాటు సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

## సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు ఎంపిక



శ్రావణి

పిఠాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు కాకినాడ జిల్లా పిఠాపురం విద్యార్థిని ఎంపికైంది. పట్టణానికి చెందిన బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి కేఎస్‌ఎస్ శ్రావణి విజయవాడలోని మేరీ స్టెల్లా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. యూనివర్సిటీ పరిధిలో జరిగిన పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా కేరళలో ఈనెల 18 నుంచి 24వ తేది వరకు జరిగే సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక చేశారు. ఆమె గతంలో పిఠాపురంలో ఉండగా ఐదుసార్లు జాతీయ బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికైంది. ఆమెను పిఠాపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగలి కోటేశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి బొజ్జా మాణిక్యాలరావు, జిల్లా సభ్యులు కొత్తెం సుందరకుమార్, సంబారు అర్జున్, గరికపాటి దుర్గాప్రసాద్, బొజ్జా సతీష్ అభినందించారు.



## తాటిపర్తిలో ముగిసిన షష్ఠి మహోత్సవాలు

గొల్లప్రోలు, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో స్వయంభూ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 87వ షష్టి మహోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. స్వామికి సుప్రభాత పఠనం, సహస్ర నామార్చన నిర్వహించారు. రాత్రి శ్రీపుష్పయాగం జరిపించారు. ఉదయం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగించారు. భక్తులు ఉయలసేవ జరిపారు. వేదపండితులు ఆకొండి వెంకటేశ్వరశర్మ, ప్రధానార్చకులు పూజాది కార్యక్రమాలు జరిపించగా ఆలయ కమిటీ చైర్మన్ కంపట్ల సత్యనారాయణ, సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



స్వామివారికి శ్రీపుష్పయాగం దృశ్యం

## సామర్లకోటలో డిప్యూటీ స్పీకర్ సతీమణి పూజలు

సామర్లకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): హనుమద్ వ్రత పర్వదినం పురస్కరించుకుని కాకినాడ జిల్లా సామర్లకోట కంచి మహాసంస్థానం ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం శుక్రవారం సామూహిక వ్రత పూజలు నిర్వహించారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణంరాజు సతీమణి రమాదేవి ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం ఎదుట శుక్రవారం హనుమద్ వ్రత పూజలను నిర్వహించారు. రమాదేవికి కంచిమహాసంస్థానం వ్యవస్థాపక కుటుంబీకులు వరం జలి ఆధ్వర్యంలో ఆలయ పండితులు స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనంతోపాటు ప్రసాదాలు అందజేశారు.



పూజల్లో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ సతీమణి

## దుర్గాడలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**4.40 మెట్రిక్ టన్నుల ఎరువులు, 9.25 లీటర్ల పురుగుమందుల స్వాధీనం**

గొల్లప్రోలు రూరల్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని వెంకటేశ్వర ఏజెన్సీస్‌లో 4రోజులుగా జరిగిన విక్రయాలు, రికార్డులు, నిల్వలను పరిశీలించారు. రికార్డుల్లో తేడాలు ఉండడంతో రూ.1.41లక్షల విలువైన 4.40 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకుని 6(ఏ) కేసు నమోదు చేశారు. అదే విధంగా గణేష్ ట్రేడర్స్‌లో 9.25లీటర్ల వివిధ పురుగుమందులను సీజ్ చేశారు. విజిలెన్స్ ఎస్పీ స్నేహిత ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో సీఐ టి.నాగ వెంకటరాజు, ఏజీ లక్ష్మణరావు, ఏఈ సుబ్రహ్మణ్యం, పీసీ వీరబాబు, తునికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ పి.సరోజిని, మండల వ్యవసాయాధికారి కేవీవీ.సత్యనారాయణ పాల్గొన్నారు.



దుర్గాడలో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

# ప్రతిభావంతులకు 'నన్నయ' చక్కని వేదిక

**● రిజిస్ట్రార్ సుధాకర్ ● అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం**



క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ సుధాకర్

దివాన్‌చెరువు, డిసెంబరు13 (ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం చక్కని వేదిక అవుతుందని రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నన్నయ విశ్వవిద్యాలయం విద్యకళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ క్రీడాకారుల వందనాన్ని స్వీకరించారు. క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2రోజులపాటు జరిగే ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల నుంచి హాజరైన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లో విశ్వవిద్యాలయ జట్టుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అథ్లెటిక్స్‌లో రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ వంటి 24 ఈవెంట్లలో పురుషులు, మహిళలకు పోటీలు జరుగుతాయని తెలిపారు. అనంతరం హాఫ్ మారథాన్(21 కిలోమీటర్లు) మహిళ పరుగు పందెంలో మొదటి మూడుస్థానాలు సాధించిన జి.పావని(ఎస్‌సీఆర్ డీఏసీఈ, గోపన్నపాలెం) ఎస్.సౌమ్యశ్రీ(ఎపీ సీడీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాకినాడ), బి.నాగలక్ష్మీదుర్గ(ఎస్‌సీఆర్ డీఏసీఈ, గోపన్నపాలెం)లకు పతకాలు అందజేసి అభినందించారు. పురుషుల విభాగంలో మొదటి మూడు స్థానాలు సాధించిన బి.సురేష్ (ఎస్‌కేఎండీసీ, తణుకు)ఏ.మోహనకృష్ణ ప్రసాద్ (డీఎన్‌ఆర్ కళాశాల, భీమవరం) వి.సాయికుమార్(డిగ్రీ కళాశాల, భీమడోలు)కు పతకాలు అందజేసి అభినందించారు. అలాగే డిస్కస్ త్రో మహిళా విభాగంలో సీహెచ్ శోభారాణి (ఎస్‌ఎస్‌ఆర్‌డీఏసీఈ, గోపన్నపాలెం), ఎస్.శ్రీలక్ష్మీలావణ్య( నన్నయ విశ్వవిద్యాలయం) కె.శ్రీదేవి (ఎస్‌ఎస్‌ఆర్‌డీఏసీఈ, గోపన్నపాలెం) తొలి మూడు స్థానాల్లో నిలిచి పతకాలను అందుకున్నారు. తరువాత ఐదు వేల మీటర్ల వాకింగ్ రేస్‌లో మహిళా విభాగంలో ప్రతిభ కనబరిచిన వి.నాగలక్ష్మి, సీహెచ్.యూస్మిదుర్గ, ఎస్.పుష్పలతలకు పతకాలు ప్రదానం చేశారు. ఇరవై వేల మీటర్ల వాకింగ్ రేస్ పురుషుల విభాగంలో జి.వీరవెన్నెల, యూ.వీరమయ్య, ఎస్.హేమసాయిలకు పతకాలు అందజేసి అభినందించారు. మిగిలిన క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు పి.సురేష్‌వర్మ, ఎస్.ఉదయభాస్కర్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి, కార్యనిర్వాహక చైర్మన్ కె.సుబ్బారావు, కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లంగి వెంకట సుబ్రహ్మణ్యం, పరిశీలకులు సాల్మన్ దేవానంద్, వ్యాయామవిద్య అధ్యాపకులు బాలసత్యనారాయణ, వి.రామ్‌గోపాల్, ఎంబిల్లి మూర్తి, డీఎన్‌ఆర్ కళాశాల పీడీ రాజు ఉన్నారు.



రన్నింగ్ పోటీల్లో పాల్గొన్న మహిళా క్రీడాకారులు

# లభించని పెద్ద పులి ఆచూకీ

**కొనసాగుతున్న గాలింపు**



వేళంగి రిజర్వ్ ఫారెస్ట్‌లో గాలిస్తున్న సిబ్బంది

ప్రత్తిపాడు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం బురదకోట అటవీప్రాంతంలో 6రోజుల కిందట లేగదూడను చంపి కలకలం సృష్టించిన పెద్ద పులి ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. లేగదూడను చంపి కొద్ది మాంసం తిని వెళ్లిన పెద్ద పులి మళ్లీ తిరిగి వస్తుందని ఆ ప్రదేశంలో అటవీశాఖాధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాకు చిక్కలేదు. పులి ఎక్కడ ఉంది! ఎటువైపు వెళ్లిందో అనే సందేహాలపై అటు అటవీశాఖాధికారులు, ఇటు నట్ ప్రాజెక్ట్ గిరిజనుల్లో భయాందోళనలు నెలకొంటున్నాయి. శుక్రవారం కూడా జిల్లా అటవీశాఖాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏలేశ్వరం రేంజర్ కె.దుర్గారాంప్రసాద్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి పులి సంచరించే అవకాశం ఉన్నప్రదేశాల్లో కెమెరాలు ఏర్పాటు చేసుకుని గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. వేళంగి, తాడువాయి, దోపర్తి రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు గ్రామాల్లో అటవీ సిబ్బంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులి కదలికలు కనిపిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నారు.

**అధికారుల అత్యవసర సమావేశం**

నియోజకవర్గంలోని రిజర్వ్‌ఫారెస్ట్‌ను ఆనుకుని ఉన్న సబ్‌ప్లాన్ ఏజెన్సీ గ్రామాల్లో ఏర్పాటు చేసే విద్యుత్ కంచెల వల్ల పెద్ద పులి విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా అటవీ, విద్యుత్, పోలీస్ శాఖాధికారులు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే ఉలిగోగుల రిజర్వ్ ఫారెస్ట్‌లో వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలను తొలగించారు. బురదకోట అటవీప్రాంతంలో తిష్టవేసినట్టుగా భావిస్తున్న పెద్ద పులి సంరక్షణ అధికార యంత్రాంగానికి విద్యుత్ కంచెల ఉచ్చులతో సవాల్‌గా మారింది.

# భార్యపై అనుమానం.. వ్యక్తిపై దాడి

**ముగ్గురి అరెస్ట్**



బూరుగుపూడి వద్ద పుంతరోడ్డులో తగలబెట్టిన బైక్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ

కిర్లంపూడి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): భార్యపై అనుమానం రావడంతో భర్త ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటనపై శుక్రవారం కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనికి సంబంధించి ఎస్ఐ సతీష్‌బాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన సతీష్ తన భార్యమీద అనుమానం పెంచుకున్నాడు. ఆ గ్రామానికి చెందిన రమణ అనే వ్యక్తితో సంబంధం ఉందని అనుమానం పెంచుకుని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. శుక్రవారం సతీష్ అన్నయ్య రాజు, బావమరిది శివతో కలిసి మోటార్ బైక్‌పై వెళ్తున్న రమణను బూరుగుపూడి ఆయ్యప్పస్వామి గుడి దాటిన తర్వాత పుంత రోడ్డులోకి తీసుకుని వెళ్లి దాడి చేశారు. రమణ తప్పించుకుని పారిపోయాడు. దీంతో రమణ మోటారుసైకిల్‌ను ఆ ముగ్గురు కలిసి పెట్రోల్ పోసి తగలబెట్టారు. దీనిపై ఫిర్యాదు రావడంతో ఎస్ఐ సతీష్ నిందితులను అరెస్టు చేసి ప్రత్తిపాడు కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్‌కు తరలించారు.

**వివాహితను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు**

కిర్లంపూడి మండలం కృష్ణవరానికి చెందిన ఓ వివాహితను తన కోరిక తీర్చమని వేధిస్తున్న అదే గ్రామానికి చెందిన రమణను ఎస్ఐ సతీష్ బాబు శుక్రవారం అరెస్టుచేసి కేసు నమోదు చేశారు. అతడిని ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచగా 15రోజులరిమాండ్ విధించినట్టు తెలిపారు.

# అధిక లాభాలు ఆశ చూపి టోకరా

**భార్యభర్తలపై కేసు నమోదు**

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అధిక లాభాలు వస్తాయని ఎంఎస్‌కె కంపెనీలో పొదుపు చేయాలని భార్యభర్తలు పలువురిని నమ్మించి మోసగించిన వైనంపై రామచంద్రపురం పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ముచ్చిమిల్లి రోడ్డులో సాయిబాబా గుడి వద్ద నివాసం ఉంటున్న సామికన్నా శశికుమార్‌తో అదే ప్రాంతంలో ఉండే మత్తాల నవీన్‌కుమార్, మత్తాల సాయి పల్లవి పరిచయం పెంచుకున్నారు. ఎంఎస్‌కె ట్రేడింగ్ అడ్వయిజరీ కంపెనీలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని శశికుమార్‌ను నమ్మించి ప్రోత్సహించారు. దీంతో శశికుమార్ రూ.లక్ష ఇన్వెస్ట్ చేయగా నెలలో రూ.25 వేలు లాభం వచ్చింది. ఇంకా పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే మరింత లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో శశికుమార్ మిత్రులు, బంధువులకు తెలిపి వారి వద్ద నుంచి సొమ్ము తీసుకుని కంపెనీలో పెట్టుబడి పెట్టాడు. సాయికుమార్‌తో పాటు 14 మంది కంపెనీలో ఉద్యోగులుగా చేరి జతయులను కూడా ప్రోత్సహించారు. శశికుమార్ రూ.కోటి వరకు, మిగిలిన 14 మంది కూడా పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టారు. అయితే నవీన్‌కుమార్, సాయిపల్లవి గత 6 నెలలుగా వారికి వేతనాలు, లాభాలు చెల్లించడం లేదు. డబ్బుల విషయమై అడుగగా 10 రోజుల నుంచి సమాధానం చెప్పడం లేదు. ఇలీవల విలువంటి సమాచారం లేకుండా ఇల్లు వదిలి పోయినట్టు పోలీసులకు శశికుమార్ ఫిర్యాదు చేశాడు. తమను నమ్మించి మోసగించిన ఆ జంటపై చర్యలు తీసుకోవాలని కోరారు. రామచంద్రపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

# 12న ఉమ్మడి జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలు

**కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు**

అమలాపురం టౌన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా వచ్చే ఏడాది జనవరి 12న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఉమ్మడి జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్, ఫిజిక్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహిస్తున్నట్టు కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు తెలిపారు. అమలాపురం హెల్త్‌ఫిట్‌నెస్ జిమ్‌లో శుక్రవారం పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు యెనుముల కృష్ణపద్మరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కోనసీమ బాడీబిల్డింగ్ అసోసియేషన్, హెల్త్‌ఫిట్‌నెస్ జిమ్ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్టు కార్యదర్శి కంకిపాటి వెంకటేశ్వరరావు వివరించారు. జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల నుంచి సుమారు 250మంది క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. ఈ పోటీలను 4 విభాగాలుగా పది కేటగిరీల్లో నిర్వహిస్తామని తెలిపారు. మెన్స్ 55కిలోలు, 60, 65, 70, 75, 75కిలోల పైబడిన విభాగాలలోను, మాస్టర్స్ దివ్యాంగులు విభాగాలలో, ఫిజిక్ స్పోర్ట్స్ పోటీలను వేర్వేరుగా నిర్వహిస్తామన్నారు. విజేతలకు నగదు పురస్కారంతోపాటు మెడల్స్, మెడల్స్ అందజేస్తామన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గారపాటి చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మట్టపర్తి సముద్రం, నార్ని శ్రీను, బిక్కం రాజబాబు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

## నేడు ఉమ్మడి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల న్యాయస్థానాల్లో జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని, ఉదయం 10 గంటల నుంచి కేసులు పరిష్కరిస్తామన్నారు.

## నేడు భీమేశ్వరస్వామి జన్మనక్షత్ర పూజలు

ద్రాక్షారామ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరస్వామివారి జన్మనక్షత్రపూజలు శనివారం నిర్వహిస్తారు. ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవ, మేలుకొలుపు, ఉదయం 5 గంటలకు తీర్థపు బిందె, ప్రాతఃకాల అర్చన జరుగుతాయి. అనంతరం మంత్రి సుభాష్‌తో సంకల్పం తర్వాత గణపతిపూజ, మహాన్యాసం, ఏకాదశ రుద్రాభిషేకం తదుపరి స్వామివారికి లక్షపత్రిపూజ, మాణిక్యాంబ అమ్మవారికి లక్షకుంకుమపూజ నిర్వహిస్తారు. అనంతరం నందిమహాసేనానికి సగౌరోత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం మహా నివేదన, సాయంత్రం సోమవార మండపంలో ప్రదోషకాలార్చన నిర్వహిస్తారు. రాత్రి 9.30 గంటలకు నీరాజన మంత్ర పుష్పములు సమర్పిస్తారు. సాంప్రదాయిక కార్యక్రమాలు ప్రధానంగా జరుగుతుందని అధికారులు తెలిపారు.

## 16న జాబ్ మేళా

కాకినాడ సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16న కాకినాడ వికాస కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. ఈ మేళాలో వివిధ కంపెనీల్లో టీమ్ లీడర్, ఎగ్జిక్యూటివ్ సేల్స్ అడ్వయిజర్, రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 30ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు కాకినాడ కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు సర్టిఫికెట్ల జెరాక్స్‌తో హాజరుకావాలన్నారు. 77993 76111లో సంప్రదించాలని కోరారు.

## ఆదివారం కూడా వందేభారత్ ఎక్స్‌ప్రెస్

సామర్లకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): విశాఖ-సికింద్రాబాద్ మధ్య సామర్లకోట మీదుగా ప్రస్తుతం నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును డిసెంబరు 15 నుంచి ఆదివారం కూడా నడుపనున్నట్టు రైల్వే ఉన్నతాధికారులు సామర్లకోట రైల్వే స్టేషన్ అధికారులకు జారీ చేశారు. 20833 నంబరు గల విశాఖ- సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖలో ఆదివారం ఉదయం 5.45 గంటలకు బయలుదేరి సామర్లకోటకు 7.13 గంటలకు, రాజమహేంద్రవరానికి 7.53 గంటలకు, విజయవాడకు 9.50 గంటలకు, ఖమ్మం 11.00 గంటలకు, వరంగల్‌కు 12.05 గంటలకు, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 2.15 గంటలకు చేరుకుంటుంది. 20834 నంబరు గల సికింద్రాబాద్-విశాఖ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్‌లో ఆదివారం సాయంత్రం 3 గంటలకు బయలుదేరి వరంగల్‌కు 4.35 గంటలకు, ఖమ్మం 5.45 గంటలకు, విజయవాడకు రాత్రి 7 గంటలకు, రాజమహేంద్రవరానికి 8.53 గంటలకు, సామర్లకోటకు 9.33 గంటలకు, విశాఖకు రాత్రి 11.35 గంటలకు చేరుతుందని తెలిపారు.

# రేపు వర్గీకరణ వ్యతిరేక సభ


సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ దేవిప్రసాద్

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జేఏసీ చైర్మన్ దేవి ప్రసాద్**

రాజమహేంద్రవరం సిటీ ,డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో భాగంగా ఈ నెల 15న గుంటూరులో జరిగే వర్గీకరణ వ్యతిరేక సభను విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ దేవి ప్రసాద్ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం రాజీవ్‌గాంధీ విద్యాసంస్థలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పం జాబ్‌లో ఒక కేసు విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనను దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చినట్టుగా మనువాదులతో కలిసి కుట్ర చేశారన్నారు. ఎస్సీ వర్గీకర ణపై వర్గీకరణపై కేంద్రానికే అధికారం ఉందన్నారు. వర్గీకరణను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. మాజీ ఎంపీ హర్షకు మార్ మాట్లాడుతూ నల్లపాడులో జరిగే మాలల గర్జన సభకు ప్రతి మాల తరలిరావాల న్నారు.జీవీ శ్రీరాజ్ మాట్లాడుతూ క్రిమిలేయర్ అనేది అన్ని కులాలకు వర్తిస్తే తాము స్వాగతి స్తామన్నారు. ఒక్క దళితులకే వర్తించేటట్టు అమలు చేయడడం చాలా బాధాకరమ న్నారు.సమావేశంలో జీవీ సుందర్, యర్రా రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నా మాటలకు మాజీ ఎమ్మెల్యే వక్రభాష్యం

**ఎమ్మెల్యే నల్లమిల్లి**


రామవరంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, డిసెంబరు 13: అనపర్తి వైసీపీ కార్యాయలంలో బీఆర్ అంబేడ్కర్‌కు అవమానం జరిగిన విషయంపై తాను మాట్లాడిన దానికి మాజీ ఎమ్మెల్యే వక్రభాష్యం పలుకుతున్నారని, అసలు విషయాన్ని దాచిపెట్టి విషయాన్ని పక్క దోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రామవరంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు అంబేద్కర్ పేరు కూడా పలకడం రాదని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే.. రాజ్యాంగం, అంబేడ్కర్ ఆలోచనా విధానంపై చర్చకు వచ్చి తనకున్న విషయ పరిజ్ఞానాన్ని నిరూపించుకో వాలన్నారు. అనపర్తి సర్పంచ్‌ను చీకటి గదిలో ఉంచారని ఆయన చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదం గా ఉన్నాయని, ఆయన అధికారంలో ఉన్నపుడు వైసీపీ ప్రజాప్రతినిధులకు ఇచ్చిన గౌరవం తాను గెలిచిన తరువాత వారికి ఇచ్చిన గౌరవంపైనా చర్చకు రావాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తన కుటుంబ పాలనతో ఎక్కడా బీసీ, ఎస్సీ ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా అవ మానపరచిన అనేక సంఘటనలపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రావాడ నాగు, నూతిక బాబూరావు, ఒంటిమి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 16న జాబ్‌మేళా

రాజమహేంద్రవరం రూరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో రాజమ హేంద్రవరం సిటీ నియోజకవర్గంలో మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈనెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్రప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మూడు ప్ర ముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, వాటిలో వివిధ విభాగాల్లో పనిచేయడానికి ఐటీఐ డిప్లొమో, బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన 19 నుంచి 35 ఏళ్లలోపు వయస్సుగల వారు అర్హులని తెలి పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. తగిన అర్హత ఉన్న అభ్యర్థులు ముందుగా తమ పూర్తి వివరా లను naipunyam.ap.gov.in/user-registration వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయ్యి రెజ్యూమ్‌తోపాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్‌మేళాకు ఉదయం 10గంటలకు రావాలని కోరారు. మరింత సమాచారం కోసం 99888 53335, 87126 55686, 87901 18349, 87901 17279 సంప్రదించాలని జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్రప్రసాద్ కోరారు.

# నేడు గోదావరిమాతకు మహా నీరాజనం

కొవ్వూరు, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): మార్గ శిర పూర్ణిమ సందర్భంగా అఖండ గోదావరి మాతకు శనివారం మహా నీరాజనం అందజేస్తు న్నట్టు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలి గొట్ల కృష్ణారావు తెలిపారు. శనివారం సాయం త్రం గోష్పాదక్షేత్రంలో గోదావరి మాత ఆలయం వద్ద అష్టోత్తర పూజా కార్యక్రమాల అనంతరం మహా నీరాజనం అందించనున్నట్టు చెప్పారు.

# భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

» డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి
» గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
» సమస్యలపై రైతులు, గ్రామస్థుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ


దుళ్లలో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

కడియం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): రైతుల భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు అని డిప్యూటీ కలెక్టర్ కె.వేదవల్లి తెలిపారు. దుళ్లలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. ఈ సందర్భంగా మ్యూటేషన్ కోసం 5, ఎఫ్‌లైను కోసం 4 దరఖాస్తులు వచ్చాయని తహ సీల్దారు కె.పోశిబాబు తెలిపారు. వీటితో పాటు రీసర్వే సరిగా లేదని, సర్వే నివేదికలు అందలే దని, సర్వే నెంబర్లలో హెచ్చు తగ్గులు, విస్తీర్ణంలో లోటుపాట్లు ఉన్నాయని, పాస్‌బుక్‌లు మంజూరు కాలేదని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చిట్టూరి అమ్మిరాజు, గుర్రపు సత్యనారాయణ, కూటమి నాయకులు కంటిపూడి శ్రీను, ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, సూరపురెడ్డి భరత్, మెర్ల అయ్యప్ప తదిత రులు పాల్గొన్నారు.

**రాజానగరం:** భూసమస్య లకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో లోపాల సత్వర పరి ష్కారం కోసమే రెవెన్యూ స దస్సులు నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ ఎన్.లక్ష్మీలావణ్య అన్నారు. మండలంలోని తోకా డ, మల్లంపూడి గ్రామాలకు సంబంధించి శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ఎక్కువ శాతం మంది రైతులు మ్యుటేషన్, సర్వే నం బర్లు సవరణ, రికార్డులో భూముల హెచ్చు తగ్గులు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలు సమర్పి స్తున్నారని, వీటన్నింటిని ఆన్‌లైన్‌లో నమో దు చేసి సకాలంలో పరిష్క రించే దిశగా చర్యలు చేపడతా మన్నారు. ఈ సదస్సులో 21 అర్జీలను అందజేశా రన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ శాంతి, వివిధ శాఖల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

**గోకవరం:** మండలంలోని తిరుమలాయపాలెంలో నిర్వహించిన సదస్సులో తహశీల్దారు ఎంవీ సాయిప్రసాద్ పాల్గొని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ భూపర మైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 12 అర్జీలు రైతుల నుంచి అందాయి. ఎటువంటి భూ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని తహశీల్దారు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పురంశెట్టి శివాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లేపల్లి సత్యనారాయణ, నంబూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.


తిరుమలాయపాలెంలో సదస్సులో అధికారులు, తదితరులు

# విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుక


సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులు

రాజమహేంద్రవరం కల్చరల్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): హీరో విక్టరీ వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా వెంక టేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవీ హనుమంతరావు అధ్యక్షతన శ్యామలా థి యేటర్ ఆవరణలో జన్మదిన వేడుకలు నిర్వ హించారు. కేక్ కట్ చేసి పేదలకు చీరలు, దుప్పట్లు,స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. థి యేటర్ స్టాఫ్‌కు స్వీట్ బాక్సులు అందజేశా రు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బట్టం కి ప్రకాష్, సురేష్ మూవీస్ మేనేజర్ జె.లక్ష్మ ణరావు, రాయుడు వెంకటస్వామి(బాబ్జి),రా యుడు సతీష్ బాబు, శ్యామలా థియేటర్ మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.వేడుకల్లో అభిమానులు కె.జగదీష్, జి.కైలాస్, ఎం .దేవీశివ ప్రసాద్,టి.లక్ష్మీరాజ్,వియ్యపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



రాజమహేం ద్రవరం సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్ర వరం రైల్వేస్టేష న్‌లో మొదటి ప్లాట్ ఫారం పుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద సుమారు 38 ఏళ్ల వయసుగల గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం పడి ఉందని శుక్రవారం జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. మృతుడు నీలం రంగు ఫుల్ హ్యాండ్స్ షర్టు, నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వా సుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . మృతుడు వివరాలకు సీఐ 94406 27551, ఎస్ఐ 9491444022కు సమాచారం అందించాలని జీఆర్‌పీ పోలీసులు కోరారు.

# 'మాలల మహాగర్జన'ను జయప్రదం చేయండి

**రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కో కన్వీనర్ లక్ష్మీపతిరావు**

రాజానగరం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యం లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న గుంటూరులో తలపెట్టిన మాలల మహాగర్జన సభను విజయవంతం చేయాలని రాజ్యాంగ హ క్కుల పరిరక్షణ సమితి జిల్లా కోకన్వీనర్ మేకల లక్ష్మీపతిరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు, క్రిమిలేయర్‌కు సుప్రీంకోర్టు అను కూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. ఒక పక్క జాతీయస్థా యిలో మాయావతి, చిరాగ్ పాశ్వాన్, అజాద్ రావణ్, రామ్‌దాస్ అదవాలే వంటి మాదిగ నేతలే ఎస్సీ వర్గీకరణ చేయవద్దంటూ మనువాద పార్టీలకు వ్యతిరేకంగా పోరాడుతుంటే, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం మంద కృష్ణ మనువాద భావ జాలం కలిగిన పార్టీలకు మద్దతునివ్వడం శోచనీ యమన్నారు. మాలలు ఐకమత్యంతో.. ఎస్సీ వర్గీ కరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌ను రద్దుచేసి, ఎస్సీ వర్గీకరణను విరమిం చుకోవాలనే డిమాండ్‌తో భారీగా గుంటూరు వెళ్లి సభను విజయవంతం చేయాలని లక్ష్మీపతి రావుతో పాటు పలువురు పిలుపునిచ్చారు.

# పోటాపోటీగా ఉద్యోగ సంఘాల కార్యక్రమాలు

**జేకేలో ఉద్యోగుల మహాసభ**

**పుష్కరవనంలో వన భోజనాలు**

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13( ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో పోటా పోటీగా ఉద్యోగ సంఘాల కార్యక్ర మాలు ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక జేకే గార్డెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గులు సంఘం (ఏపీజీఈఏ) ఆధ్వర్యంలో ఉద్యోగులు మహాసభ నిర్వహిస్తున్నారు. కే ఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో ఉద యం 10గంటలకు ఈ సభ జరుగుతుంది. అలాగే మరో ఉద్యోగుల సంఘం(ఏపీజీఈ ఏపీహెచ్‌అండ్‌ఎంఈయు, ఐఎన్‌టీయూసీ, ఏపీఈడబ్ల్యుఅండ్ సీడబ్ల్యుఏ, పీఆర్‌జీఎస్, ఆర్‌ఈవీ సంఘాలు) సౌజన్యంతో రాజమ హేంద్రవరం ఆటోనగర్ పుష్కరవనంలో ఉద్యోగులు వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10గంటల నుంచి ఈ కార్యక్రమం నిర్వహించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజలంతా ఆరోగ్యంగా ఉండ డమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లో రూ.40లక్షలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించామన్నారు. పే దలకు మెరుగైన వైద్యం అందించే దిశగా రాజ మహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిని ప్రక్షాళన చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబా బు, కడలి రామకృష్ణ, బుడ్డిగ రవి, కంటి పూడి రాజేంద్రప్రసాద్, పిల్లి శ్యామ్, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, అజ్జరపు రమేష్ పాల్గొన్నారు.


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు


బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ జయానందకుమార్, రిజిస్ట్రార్ శర్మ తదితరులు

# రాష్ట్ర యువజనోత్సవాలకు గైట్ విద్యార్థుల ఎంపిక

రాజానగరం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి) : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇటీవల నెహ్రూ యువజన కేంద్రం నిర్వహించిన జిల్లా యువజనోత్సవాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపికైనట్టు గైట్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ టి.జయా నందకుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(గైట్) స్వయం ప్రతిపత్తి కళాశాలలోని ఆటోమొబైల్ ఇంజనీరిం గ్ (ఏఎంఈ) విద్యార్థులు వ్యక్తిగత విభాగంలో ఓం ప్రకాష్ ఆర్ఎక్స్ 100 సోలార్ బైక్‌ను, గ్రూపు విభాగంలో శ్రీహర్ష, హరి ఘాట్ రోడ్డులో ప్రమాదాల నిర్మూలనపై ప్రదర్శించిన ప్రాజెక్టు లకు ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపికైనట్లు చెప్పారు. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థి సోమనాధ్ వ్యక్తిగత విభాగంలో ద్వితీయ బహుమతి లభించగా, మెకానికల్ విభాగం విద్యార్థులు సాయి కిరణ్, నితిన్ సందీప్, మణికంఠ, నరసింహ, దుర్గా ప్రసాద్ తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈసందర్భంగా జీజీయు రిజిస్ట్రార్ పీఎంఎంఎస్ శర్మ, డీన్ లీలావతి, సుబ్రహ్మణ్యం, నిర్మలాదేవి, బి. శ్రీనివాస్ తదితరులు విద్యార్థులను అభి నందించారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సన్నద్ధం


సాగునీటి సంఘాల ఎన్నికలపై సిబ్బందికి సూచనలిస్తున్న దృశ్యం

అనపర్తి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం నిర్వహించే సాగు నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఇరిగేషన్ ఏఈ సజని తెలి పారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహ శీల్దార్ అనిల్‌కుమార్, ఏవో, ఏపీవోలు, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# రేపు ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్‌లో విద్యార్థి విజ్ఞాన్ మంథన్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్‌సీఈఆర్‌టీ, ఎన్‌సిఎస్ఎమ్, విజ్ఞాన భారతి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ప్రతిభా పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ 2024 రాష్ట్రస్థాయి శిబిరం ఆదివారం రాజమ హేంద్రవరం ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్‌లో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ పివియ ల్ఎన్ శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం రాజమ హేంద్రవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఏటఎస్‌ఏటి అండ్ ఐసిఎస్‌టీ, ఐకే ఎస్, అవుట్ ఆఫ్ బాక్స్ ఎక్టివిటీ, ఈఎస్‌టీ ల్యాబ్ ఆక్టివిటీ , ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, మేథమెటిక్స్ తదిత ర ఆరు విభాగాల్లో విద్యార్థులు పరీక్షలు నిర్వ హించి జాతీయస్థాయి పోటీలకు ప్రతి తరగతి నుంచి ఫస్ట్, సెకండ్, థర్డ్‌స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 18 మంది విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి జాతీయస్థాయి శిబిరానికి ఎంపిక చేయడం కోసం ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు.

# పొట్టిలంకలో క్రిస్మస్ వేడుక

కడియం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కడియం మండలం పొట్టిలంక బైబిల్‌మిషన్ సెయింట్ దేవదాసు పెనుయోలు ప్రార్థనా మందిరంలో రెవరెండ్ చిక్కాల పాల్‌దొరబాబు నిర్వహణలో క్రిస్మస్ వేడుక జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య వర్తమానికులుగా విచ్చేసిన కాకినాడ బేతెస్థ స్వస్థతశాల నిర్వాహకులు విమలా ఏసురత్నం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విశ్వాసం, విధేయతతో ఏసుప్రభువును ఆరాధించాలన్నారు. రెవరెండ్ డి.రతన్‌రాజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సరోజిని ప్రార్థన చేశారు. అరుణ, స్వరూప, దొరబాబు, బేబి, లలితచిరంజీవి, పద్మ, రాజీ తదితరులు పాల్గొన్నారు. వచ్చిన ఏసుప్రభు భక్తులకు జ్యోతి, ఆనందకుమారి, తాజుద్దీన్‌లు కేకు, పులిహోర అందించారు.


ఎరువుల షాపులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

# ఎరువుల షాపులపై విజిలెన్స్ దాడులు

**రూ.17.40 లక్షల సరుకు సీజ్**

సీతానగరం, డిసెంబర్ 13(ఆంధ్రజ్యోతి): రఘుదేవపురంలోని ఎరువుల షాపులపై శుక్ర వారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, విజిలెన్స్ ఎస్పీ స్నేహిత ఆధ్వర్యంలో దాడులు చేసి రూ.17.40 విలువైన ఎరువుల బస్తాలను సీజ్ చేసినట్లు ఏవో రామతులసి తెలిపారు. రఘుదేవపురంలోని లక్ష్మీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ అండ్ ఫెర్టిలైజర్స్, వెంకటమోహన్ ట్రేడర్స్ షాపులను తనిఖీ చేసిన అధికారులు షాపు యజమానులు రాసిన బిల్లులకు ప్రస్తుతం ఉన్న స్టాకు వ్యత్యాసాన్ని గుర్తించి అధికంగా ఉన్న ఎరువుల బస్తాలను సీజ్ చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ మధు బాబు డీసీటీవో నవీన్ కుమార్, ఏవో రామతు లసి, సిబ్బంది శివ, రవితేజ పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతి

కడియం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కడియం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కేవీవీ సత్యనారాయణ (55) శుక్రవారం మృతిచెందారు. 1993 బ్యాచ్‌ కు చెందిన ఈయన లాలాచెరువులో ఉం టారు. రెండేళ్ల క్రితం కడియం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈనెల 9న సాయంత్రం అలసటగా ఉండడంతో రాజ మహేంద్రవరం ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించ గా శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీఐ ఏ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు, సిబ్బంది విచారం వ్యక్తం చేశారు.

# 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు


కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి

కోరుకొండ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో 16వ తేదీ నుంచి వచ్చేనెల 13 వరకు ధనుర్మాస ఉత్స వాలు నిర్వహిస్తున్నట్టు దేవస్థానం చైర్మన్ పరా సర రంగరాజ భట్టర్‌స్వామి, అన్నవరం దేవ స్థానం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6.44 గంట లకు ధనుర్మాస సేవా కాలం ప్రారంభమవుతోం దన్నారు. ముప్పై రోజులపాటు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ధనుర్మాస సేవా కాలం జరుగుతుందన్నారు. రోజూ గోదాదేవికి గ్రామో త్సవం జరుగుతుందన్నారు.

**వెంకటేశ్వరస్వామి ఆలయంలో:** కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుంచి జనవరి 13వ తేదీ సోమవారం వరకు ఈ ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిరోజూ స్వామి సన్నిధిలో ఉదయం 5.30 గంటలకు తిరుప్పావై సేవా కాలం, తీర్థప్రసాద గోష్టి ఉంటుందన్నారు. వైకుంఠ ఏకాదశి సంద ర్భంగా స్వామి వారి ఉత్తరద్వార దర్శనం ఉంటుందన్నారు.

# ఎమ్మెల్యేకు సన్మానం


ఎమ్మెల్యే నెహ్రూకు శాలువా కప్పి సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

గోకవరం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): గోక వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో నిధులు వెచ్చించడం పట్ల కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ఆరం భంలో పుస్తకాల పంపిణీ కోసం కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే నెహ్రూకు కళాశాల్లో నెలకొన్న సమస్యలను అధ్యాపకులు, స్థానిక నాయకులు ఏకరువు పెట్టారు. దీంతో ఎమ్మెల్యే సానుకూల ంగా స్పందించి ముందుగా కళాశాల లోపలికి వెళ్లేందుకు వీలుగా సిమ్మెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కాంపౌండ్ వాల్, గ్రౌండ్ ఫిల్లింగ్, తదితర సమస్యలను పరిష్కరించేందుకు నిధు లు ఇవ్వనున్నట్టు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూను శుక్రవారం ఆయన స్వగ్రామమైన ఇర్రిపాకలో కళాశాల ప్రిన్సిపాల్ కెఎస్ సుధాకర్, అధ్యాపకులు తోట శ్రీనివాస్, గరగ శ్రీనివాస్, పి.సంధ్య, పి.రేవతిలక్ష్మి తదితరులు కలిసి సత్కరించారు. అధ్యాపకుల వెంట టీడీపీ మండల అధ్యక్షుడు మంగరౌతు రాము, సిద్ధా పవన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

# యువకుడిపై పోక్సో కేసు

సీతానగరం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): దేవరపల్లి మండలం, కృష్ణపాలెంకు చెందిన ఇరవై ఏళ్ల చాప దుర్గాప్రసాద్‌పై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివ రాల మేరకు...చినకొండేపూడికి చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి గురువారం రాత్రి దుర్గాప్రసాద్ కృష్ణపాలెం తీసుకు వెళ్లా డన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## యువతులపై బైండోవర్ కేసులు

కోరుకొండ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో గౌరీశంకరుల రథోత్సవం సందర్భంగా నృత్యం చేయడానికి వచ్చిన 12 మంది మహిళలపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు కోరు కొండ ఎస్ఐ శ్యామ్ సుందర్ తెలిపారు. గ్రామ ంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమా ల్లో పాల్గొనేందుకు వీరంతా గ్రామానికి చేరుకు న్నారు. గ్రామంలోని నాలుగు ప్రదేశాల్లో సాం స్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వాటిలో నృత్యం చేయడానికి కొంత మంది యువతులు యత్నించగా పోలీసులు అడ్డగిం చారు. నృత్యాన్ని నిలిపివేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేసి బైండోవర్ కేసు నమోదు చేశా మని ఎస్ఐ తెలిపారు.

## గడ్డి ట్రాక్టర్ దగ్ధం

గోపాలపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. స్థానికుల వివరాల మేరకు శుక్రవారం ఉద యం చిన్నాయిగూడెం నుంచి వాదాలకుంట గ్రామానికి గడ్డిలోడుతో ట్రాక్టర్ వస్తుండగా వాదాలకుంట, వేదుళ్లకుంట గ్రామాల మధ్య ఉన్న సచివాలయం వద్దకు వచ్చేసరికి విద్యుత్ వైర్లు తగిలి మంటలు సంభవించాయి. దీంతో గడ్డితో పాటు ట్రక్కు కాలిపోయింది.

# మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్ల సమ్మె

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13( ఆంధ్రజ్యోతి): రాజమహేం ద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా మునిసిపల్ ఇంజనీ రింగ్ వర్కర్లు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. శుక్రవారం సమ్మె శిబిరంలో నాయకులు ఎస్.యేసుబాబు, సిరికి ప్రసాద్, యేషయ్యరాజు, బాలభవాని కుమార్, మందనక్క సాయి, బి.శ్రీను, డి.గణేష్, బి.శ్రీను, బ్రాహ్మజీ, జీ.గణేష్ కూర్చున్నారు. తమ సమస్యలను ప్రభుత్వం పరి ష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.


సమ్మె నిర్వహిస్తున్న మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్లు

# మక్కా వెళ్లిన ముస్లింలకు సన్మానం


మక్కా యాత్రకు వెళ్లి వచ్చిన ముస్లింలను సన్మానిస్తున్న దృశ్యం

సీతానగరం, డిసెంబర్ 13(ఆంధ్రజ్యోతి): సీతానగరం మసీదులో అహ్మదీయ ముస్లిమ్ కమ్యూనిటీకి చెందిన పలువురిని శుక్రవారం సన్మానించారు. గతనెల 10న ఉమ్రా మక్కాయాత్రకు వెళ్ళి వచ్చిన వంగ లపూడికి చెందిన కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్, మాజీ అధ్యక్షులు షేక్ నబీ , మహిళా జిల్లా అధ్యక్షురాలు సారాబీ, స్థానిక మహ్మ ద్ అక్బర్‌ను గ్రామ అధ్యక్షులు డేక్ ఖాసీం ఫారూక్, సభ్యులు సన్మానిం చారు. కార్యక్రమంలో షేక్ అహ్మద్ ఆలీ ఉద్దీన్ నాగూర్ సాహెబ్ , దాసాహెబ్ , షేక్ గన్‌షా వలి ఫకీ రుద్దీన్ తదితరులు పాల్గొనారు.





## పుష్పాలదరహో..

### కడియంలో సీజనల్ సందడి

పూల కడియం ఎందుకు అంటారో తెలియాలంటే సరిగ్గా ఇప్పుడే అక్కడకు వెళ్లాలి. ఈ సీజనల్ పుష్పాలకు ఇదే సరైన సమయం. ఏ నర్సరీ చూసినా విరబూసిన సుమాల సొబగులు మనసు దోచేస్తాయి. హరివిల్లు సైతం చిన్నబోయే ఆ అందాలను మీరూ చూసేయండి మరి..

8



# దోపిడీకి..ద్వారం!



కాకినాడ తీరంలో ఓడ

బార్జీని లాక్కెళుతున్న బోటు

## కాకినాడలో కుంభకోణాలు

- నాడు వైసీపీలో అక్రమార్కులు..
- రేషన్ బియ్యం స్మగ్లింగ్
- సీపోర్టులో వాటాల వశం
- రెండు అక్రమాలపై సిట్, సీఐడీ
- ప్రభుత్వం మారి..వెలుగులోకి దందా
- త్వరలో గుట్టువిప్పనున్న సిట్, సీఐడీ
- ఇప్పటికే సీ పోర్టులో దర్యాప్తు
- తాజాగా కలెక్టర్ల సదస్సులో చర్చ

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

కాకినాడ అంటే పెన్షనర్స్ ప్యారడైజ్. ఎన్నో దశాబ్దాల నుంచి ఈ నగరానికి ఆ పేరు ఉంది. కానీ ఇప్పుడు వరుస కుంభకోణాలతో కాకినాడ కాకెక్కిపోతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని నిలువునా దోచేసి కాకినాడను కుంభకోణాల నగరంగా మార్చేశారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు వేల కోట్ల రూపాయల రేషన్ బియ్యం అక్రమ రవాణా.. సీపోర్టులో బెదిరించి కేవీరావు నుంచి వాటాలను బలవంతంగా లాగేసుకున్న వ్యవహారం. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సిట్..సీపోర్టు ప్రధాన వాటాదారుడు కేవీరావు నుంచి వాటాలను కొట్టేసిన వైనంపై సీఐడీని ప్రభుత్వం నియమించింది. కాకినాడతో ముడిపడి ఉన్న ఈ రెండు ఘటనలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. తాజాగా కలెక్టర్ల సదస్సులోను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఈ అంశాలపై చర్చించారు.

### వేల కోట్లు మింగేశారు..

కాకినాడ కేంద్రంగా రేషన్ బియ్యం విదేశాలకు కొన్నేళ్లుగా యథేచ్ఛగా తరలిపోతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమార్కులు మరింత బరితెగించారు. సీఎం జగన్‌కు సన్నిహితుడైన అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి తన సోదరుడు, అనుచరుల ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని రేషన్ బియ్యంతో కలిపి విదేశాలకు ఎగుమతి చేసేవారు. గడచిన ఐదేళ్లు కాకినాడలోని యాంకరేజ్, డీప్‌వాటర్ పోర్టుల నుంచి ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబం, ఆయన అనుచరులు లక్షల టన్నుల రేషన్ బియ్యాన్ని ఓడల్లో తరలించేశారు. రేషన్ బియ్యంతో పాటు పేదలకు రాష్ట్రప్రభుత్వం పౌష్టికాహారం కింద పంపిణీ చేసిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సైతం పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేసింది. అక్రమార్కులకు బియ్యం వ్యాపారం రూ.లక్ష పెట్టుబడికి రూ.10లక్షల రాబడి సమకూరింది. వైసీపీ అధికారంలోకి రాకముందు కాకినాడ యాంక రేజ్ పోర్టు నుంచి మాత్రమే విదేశాలకు బియ్యం ఎగు మతి జరిగేది. ఆ సమయంలో 2018-2019లో ఏడాదికి పోర్టు ద్వారా 16 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగు మతి అయ్యేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా ఎగుమతులు రెట్టింపయ్యాయి. అదే సమ యంలో రేషన్ మాఫియా కోరలు చాచింది.అప్పటి సీఎం జగన్‌కు సన్నిహితుడైన కాకినాడ కీలకనేత ద్వారంపూడి తన మాఫియాను రెట్టింపు చేశాడు. దీంతో కాకినాడకు నిత్యం వేల లారీల్లో రేషన్ బియ్యం రహస్యంగా గోదాముల్లో చేరేది. అప్పటి పౌరసరఫరాల సంస్థ సైతం అక్రమార్కులకు సహకరించింది. ఈ విభాగం ద్వారంపూడి తండ్రి చేతుల్లో ఉండేది.అటు రాష్ట్ర మిల్లర్ల సంఘం కూడా సోద రుడి చేతుల్లో ఉంది. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా అనేక పెద్ద మిల్లులకు ఐదేళ్ల పాటు పని భారీగా పెరిగిపో యింది.వచ్చిన లక్షల టన్నుల రేషన్ బియ్యాన్ని సార్టెక్స్ మిల్లుల్లో పాలిష్ చేసి పేర్లు పెట్టి గోనెసంచుల్లో ప్యాకిం గ్‌లు చేసి పోర్టుకు తరలించేవారు.కిలో రూ.10లకు కొనుగోలు చేసి రూ.70 చొప్పున విదేశాలకు ఎగుమతి చేసి కోట్లకు కోట్లు సంపాదించారు. పౌరసరఫ రాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారికంగా చెప్పిన లెక్క ల ప్రకారం వైసీపీ చివరి మూడేళ్లలో పోర్టు నుంచి రూ.48 వేల కోట్ల విలువైన కోటి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు తరలించింది. అంటే రేషన్ మాఫియా ఏ స్థాయిలో వేళ్లూనుకు పోయిందో అర్థం చేసుకోవచ్చు.ద్వారంపూడిసోదరుడు వీరభద్రారెడ్డి, ద్వారంపూడి అనుచరుడు వినోద్ అగర్వాల్ కంపెనీ సరళ, మరో రెండు కంపెనీలు ఐదేళ్లలో ఏకంగా రూ.4,990 కోట్లకుపైగా బియ్యాన్ని విదేశాలకు అమ్మేశాయి.

### జ..గన్ పెట్టి.. వాటాలు కొట్టేశారు..

కాకినాడలో ప్రైవేటు పోర్టు అయిన డీప్ వాటర్ పోర్టులో ప్రధాన వాటాదారుడు కేవీ రావు. ఇతన్ని గన్‌లు పెట్టి బెదిరించి ఏకంగా బలవంతంగా వాటాలు రాయించేసుకున్న వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతోంది.అప్పటి సీఎం జగన్ ఆదేశాలతో టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి ఈ బెదిరింపుల్లో పాల్గొనడం సంచలనం రేపుతోంది.ఈ పోర్టు నిర్వహణ కన్సార్టియంలో కేవీ రావుకు 41.12 శాతం వాటా కింద 2.15 కోట్ల షేర్లు ఉన్నాయి. దీంతో ఈయన సీఎండీగా ఉన్నారు. లాభాల్లో 22 శాతం వాటా కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం చెల్లిస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకినాడ సీపోర్టుపై జగన్ కన్ను పడింది. దీని సంగతి తేల్చడానికి ఎంపీ మిథున్‌రెడ్డిని రంగంలోకి దించారు. ఈయన విజిలెన్స్ అధికారులతో పాటు తమకు అనుకూలమైన సంతానం అనే ఆడిట్ సంస్థను చెన్నై నుంచి రంగంలోకి దించారు. ఈ సంస్థ కొన్ని నెలల పాటు సీపోర్టులో రికార్డుల ఆడిట్ నిర్వహించి పలు లోపాలను సర్కారు పెద్ద సారుకు కావాల్సిన విధంగా గుర్తించింది. అంతర్గత ఆడిట్‌లో కేవీరావు రూ.994కోట్లు ప్రభుత్వానికి ఎగేసినట్టు లెక్కలు సృష్టించారు.ఈ నివేదికను చూపించి కేవీరావు మెడపై కత్తిపెట్టారు.అలా కేవీ రావు 41.12 శాతం వాటా బలవంతంగా లాగేసుకున్నారు.అందులో భాగంగా రూ.2,500 కోట్ల విలువైన తన వాటాకు కేవలం రూ.494 కోట్లు ఇచ్చి లాగేసుకున్నారని కేవీరావు ఇటీవల సీఐడీకి ఫిర్యాదు చేశారు.ఈ అరాచకం వెనుక ఉన్న విక్రాంత్‌రెడ్డి,విజయసాయిరెడ్డితో పాటు మరో ముగ్గురిపై సీఐడీ కేసు నమోదు చేసింది.అటు 'ఆంధ్ర జ్యోతి' కథనాల నేపథ్యంలో వాటాల అంశంపై దర్యాప్తు చేసి అక్రమార్కులను అరెస్ట్ చేసేందుకు వీలుగా ప్రభు త్వం కదులుతోంది.సీఐడీకి విచారణ బాధ్యత అప్పగిం చడంతో ఇటీవల అధికారులు సీపోర్టుకు వచ్చి తనిఖీలు చేశారు.పూర్తిగా తీగలాగే ప్రయత్నం చేస్తున్నారు.

### అక్రమాలకు ద్వారాలు తెరిచేశారిలా..

| ఏడాది | పోర్టు పేరు | తరలింపు |
|---|---|---|
| 2018-19 | యాంకరేజీ | 16 లక్షల మెట్రిల్ టన్నులు |
| 2019-20 | యాంకరేజీ | 19 లక్షల మెట్రిల్ టన్నులు |
| 2020-21 | యాంకరేజీ | 27 లక్షల మెట్రిల్ టన్నులు |
| 2021-22 | యాంకరేజీ | 29 లక్షల మెట్రిల్ టన్నులు |
| 2022-23 | యాంకరేజీ | 38 లక్షల మెట్రిల్ టన్నులు |
| 2023-24 | యాంకరేజీ | 24 లక్షల మెట్రిల్ టన్నులు |

దోపిడీ ఎంతలా జరిగిందో ఈ ఒక్క టేబుల్ చెప్పేస్తుంది. ఎందుకంటే 2018-19 అంటే గత టీడీపీ ప్రభుత్వంలో కేవలం 16 లక్షల మెట్రిక్ టన్నులే పోర్టు కేంద్రంగా ఎగుమతులు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చూశారా.. ఎగుమతులు అమాంతం పెరిగిపోయాయి.



ఇటీవల పోర్టులో బియ్యం తనిఖీ చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నాదెండ్ల, కలెక్టర్ షాన్‌మోహన్

### ప్రభుత్వం మారింది..పట్టేశారు!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ బియ్యం మాఫియాపై ప్రత్యేక దృష్టిసారించింది. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో స్వయంగా మంత్రి నాదెండ్ల కాకినాడకు వచ్చి పోర్టుతో సహా గోదాములన్నీ ఈ ఏడాది జూలైలో తనిఖీ చేశారు.రూ.157 కోట్ల విలువైన 50,647 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ల్యాబ్‌కు పంపడం ద్వారా 26,488 మెట్రిక్ టన్నులను రేషన్ బియ్యంగా గుర్తించారు.రేషన్ బియ్యం నేరుగా ప్యాకింగ్‌తో పోర్టుకు తరలిపోతుండడంతో కొత్తగా పోర్టు పరిసరాల్లో రేయింబవళ్లు పనిచేసేలా రెండు సమీకృత చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రతి బియ్యం లారీని తనిఖీ చేసి శాంపిళ్లు సేకరించేలా నిఘా పెట్టారు.కానీ రేషన్ మాఫియా ఒత్తిళ్లతో రాత్రివేళ తనిఖీలు నిలిచిపోయాయి.ఈ నేపథ్యంలో స్టెల్లా నౌకలో బియ్యం లోడింగ్ చేస్తుండగా అందులో 640 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్టు కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ గతనెల 27న గుర్తించారు.ఆ తర్వాత 29న పవన్‌కల్యాణ్ కాకినాడ వచ్చి నౌక వద్దకు వెళ్లి రేషన్‌బియ్యం ఉన్న షిప్‌ను సీజ్ చేయాలని ఆదేశించారు.అప్పటి నుంచి కాకినాడలో రేషన్ బియ్యం మాఫియాపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత చర్చ జరిగింది. అదే సమ యంలో ఆంధ్రజ్యోతిలో వరుసగా పలు సంచలనాత్మక కథనాలు రావడంతో బియ్యం మాఫియాను తేల్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ త్వరలో కాకినాడలో దర్యాప్తు చేయనుంది.

## నీటి సంఘాలకు నేడే ఎన్నికలు

- జిల్లాలో 809 టీసీలు, 113 నీటి సంఘాలు
- ఉదయం 8 గంటల నుంచి ప్రాదేశిక సభ్యుల ఎన్నిక
- 3 గంటల నుంచి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ల ఎన్నిక
- 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం వచ్చిందంటే అన్నీ మారాల్సిందే.. నిబంధనల మేర జరగాల్సిందే..గత ఐదేళ్లు నీటి సంఘాల ఎన్నికల ఊసేలేదు. దీంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైందో లేదో ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. శనివారమే ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలో 809 ప్రాదేశిక సభ్యులు(టీసీ), 113 నీటి సంఘాలు ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 నుంచి 1 గంట వరకూ ప్రాదేశిక సభ్యుల ఎన్నిక జరుగుతుంది.3 గంటల నుంచి 5 గంటల్లోపు నీటి సంఘాల ప్రెసి డెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు.వీరంతా ఈ నెల 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. తర్వాత ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారని.. తేదీ ఇంకా ఖరారు చేయలేదని డీఆర్వో టి.సీతారామమూర్తి తెలిపారు. గోదావరి జిల్లాల్లో నీటి సంఘాల ఎన్నికలకు చాలా ప్రాధాన్యత ఉంది. సర్పంచ్‌లు, ఆయా ప్రాంతాల రాజకీయ పెద్దల నుంచి ఎమ్మెల్యేల వరకూ ఎన్నికల్లో జోక్యం చేసుకుంటారు. సీఎం చంద్రబాబునాయుడు 1997లో నీటి సంఘా లకు అంకురార్పణ చేశారు.1999లో మొదటి ఎన్నికలు జరగ్గా, తర్వాత 2002, 2008, 2015లో జరిగాయి. అందులో 2008లో తప్ప మిగతా మూడు సార్లు చంద్రబాబు సీఎంగా ఉండగానే ఎన్నికలు జరిగాయి. గత వైసీపీ నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదు.వీటిని రద్దు చేసే యోచన కూడా చేసినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో నీటిసంఘాలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో ఎన్నికలు జరిగేవి.ప్రస్తుతం జిల్లాల విభజన వల్ల ఏ జిల్లా పరిధిలో ఆ జిల్లాకే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కానీ తూర్పు, మధ్య డెల్టాల ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు కాకినాడ, అమలాపురం పరిధిలో జరగనున్నాయి. పశ్చిమ డెల్టాకు పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో జరగనున్నాయి.ఇక తూర్పుగోదావరి జిల్లాలో 113 నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి.పుష్కర పంపింగ్ స్కీమ్, తొర్రిగడ్డ ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఎన్నికలు ఉంటాయి. మేజర్ ఇరిగేషన్ పరిధిలో 6 నుంచి 12 టీసీ(ప్రాదేశిక కమిటీ)లు ఉంటాయి. మొదట టీసీలను రైతులు ఎన్నుకుంటారు.టీసీ సభ్యులు నీటి సంఘాల ప్రెసిడెంట్, ఇతర కమిటీని ఎన్నుకుంటారు.వీరు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు.ఈ కమిటీలు జిల్లా స్థాయిలో ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారు. జిల్లాలో 18 మండ లాలు ఉన్నప్పటికీ,కొవ్వూరు,రాజమహేంద్రవరం అర్బన్,తాళ్లపూడి,చాగల్లు మండ లాల్లో నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఆయకట్టు లేకపోవడంతో అక్కడ ఎన్నికలు నిర్వహించడంలేదు.మండలాల వారీ తహశీల్దార్,ఇరిగేషన్ ఏఈ ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారు.ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.



## రైతులకు అండగా ఉంటాం : వైసీపీ



కలెక్టరేట్ వద్ద వైసీపీ నాయకుల ధర్నా

రాజమహేంద్రవరం రూరల్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అన్నదాతలకు అండగా వైసీపీ ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలని ,పెట్టుబడిసాయం అందించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు వేణు, తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మె ల్యేలు జక్కంపూడి రాజా, సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, రౌతు సూర్య ప్రకాశరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు , రుడా మాజీ ఛైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి, వైసీపీ సీడబ్ల్యూసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైసీపీ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. తొలుత జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు.

## స్వర్ణ ఆంధ్రకు పునరంకితమవుదాం

### స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రత్యక్షప్రసారం వీక్షణ సభలో జేసీ



స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రత్యక్ష ప్రసారం వీక్షణ సభలో జిల్లా అధికారుల ప్రతిజ్ఞ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర సాంకేతికత అభివృద్ధిలో మనందరం పునరంకితమవుదామని జేసీ ఎస్ . చిన్నరాముడు అన్నారు. ఆనం కళాకేంద్రంలో శుక్రవారం జరిగిన స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ప్రత్యక్ష ప్రసారంను జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. స్వర్ణఆంధ్ర విజన్ 2047ను లాంచనంగా విజయవాడలో సీఎం చంద్రబాబు నిర్వహించారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా పేదరిక నిర్మూలన ,ఉపాధి కల్పన నైపుణ్యం అండ్ మానవ వనరుల అభివృద్ధి ఇంటింటికి నీటి భద్రత రైతు -వ్యవసాయ సాంకేతికత, ప్రపంచ స్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి, ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన , సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర సాధన అన్ని దశల్లో జరగాలన్నారు. సమావేశంలో ఆర్‌డీవోలు ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఎస్.భాస్కర్ రెడ్డి,ఇతర జిల్లా అధికారులు, అంగన్వాడి సూపర్ వైజర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు.. పండగ రావాలి

- సంక్రాంతికి పనులన్నీ పూర్తికావాలి
- ధవళేశ్వరంలో సీఎన్‌జీ మదర్ స్టేషన్
- జిల్లాలో 109 ముద్రా లోన్లు
- 258 ఓడీఎఫ్ గ్రామాలే లక్ష్యం
- కలెక్టర్లతో చర్చించారు.. ప్లానింగ్ ఇచ్చారు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కలెక్టర్ల మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలు అమలుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అవన్నీ త్వరగా పూర్తికావాలని ఇటీవల జరిగిన కలెక్టర్ల మీటింగ్‌లో సీఎం చంద్రబాబు ఆదేశించారు. పల్లె పండగలో జిల్లాలో 651 పనులు శాంక్షన్ కాగా 636 గ్రౌండ్ అయినట్టు అధికార రికార్డులు చెబుతున్నాయి. ఇది 97.70 శాతం. ఇంత వరకూ 11 పనులు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ పూర్తి చేసి సంక్రాంతికి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ల మీటింగ్‌లో సీఎం చంద్రబాబు ఆదేశించారు. జిల్లాలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద గ్రామీణాభివృద్ధికి వచ్చే మార్చి 31వ తేదీకి రూ.49 లక్షల వరకూ పనులు చేయవలసి ఉంది. ఒక్కొక్కరికీ 41.79 పనిదినాలు ఇవ్వనున్నారు. జిల్లాలో ఎస్‌డబ్ల్యూపీసీలు మొత్తం 270 ఉన్నాయి. పూర్తిగా పనిచేసేవి 141 . తాత్కాలికంగా పనిచేసేవి 96 ఉన్నాయి.అసలు పని చేయనివి 33 ఉన్నాయి.వీటి నిర్వహణకు 1669 మంది గ్రీన్ అంబాసిడర్స్ (క్లాప్ మిత్ర) కావలసి ఉండగా 1283 మంది పని చేస్తున్నారు.జనవరి ఒకటో తేదీకి మొత్తం సెంటర్లు పనిచేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. మార్చి 31వ తేదీ నాటికి పూర్తిగా పనిచేయవలసి ఉంది. గ్రీన్ అంబాసిడర్లు ఇంటింట చెత్త(గార్బేజి) సేకరణ చేయాలి. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వచ్చే మార్చి 31కి మెటీరియల్ ఎక్స్‌పెండీషర్ కింద రూ 81.71 కోట్లు అంచనా వేశారు. జిల్లాలో పశువులు షెడ్లు 676 శాంక్షన్ చేశారు. అందులో 567 గ్రౌండ్ అయ్యాయి. 33 పూర్తి చేశారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలో 180 పనులు ఉన్నాయి.వాటికి రూ.1747.18 లక్షలు వ్యయ అంచనా వేశారు.బహిరంగ మల విసర్జన లేని (ఓడీఎఫ్- ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ) జిల్లాలో 258 గ్రామాలు ఉండాలనేది లక్ష్యం. 55 గ్రామాలు మోడల్ విలేజిగా ఉన్నాయి.మిగతావన్నీ ఓడీఎఫ్‌గా ప్రకటించాల్సి ఉంది. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (సీఎస్‌సీ)లు 119 నిర్మాణానికి టెండర్లు పిల వాల్సి ఉంది. ప్రస్తుతం నాలుగు ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయి. కల్వచర్లలోని ఇండస్ట్రియల్ పార్కు రోడ్డు నిర్మాణానికి 1.12 ఎకరాల స్థలం సేకరించాల్సి ఉంది. జిల్లాలో 22ఎ కింద మినహాయింపు పొందడానికి 942 ఎకరాల భూమికి సంబంధించి ప్రాసెస్ చేస్తున్నారు. రాజమహేంద్రవరంలో ఫర్నిచర్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ పనులు రూ.14.98 కోట్లతో జరుగుతున్నాయి. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం కింద 78,549 దరఖాస్తులు వచ్చాయి. మొదటి దశ కింద 71,645 వెరిఫికేషన్ చేశారు. రెండో దశ కింద 18,853 , మూడో దశ కింద 3851 పరిశీలించారు.1188 మందికి బేసిక్ ట్రైనింగ్ ఇచ్చారు.444మందికి లోన్లు శాంక్షన్ చేసి, 298 మందికి ఇప్పటికే ఇచ్చారు. వడిశలేరులో రూ.84 లక్షలతో ఒక ప్రాజెక్టు శాంక్షన్ చేశారు.జిల్లాలో 2024-25కి 109 ముద్రా లోన్లు ఇవ్వనున్నారు. వాటి విలువ 54.50 లక్షలు. ఇప్పటికే రూ.2.5 లక్షలతో ఐదుగురికి రుణాలు ఇచ్చారు. రాజమండ్రిలో వైట్‌వుడ్ బర్డ్ క్రాఫ్ట్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ రియల్‌టైమ్ గవర్నెన్స్ (డీఆర్‌టీజీ) జిల్లాలో 80శాతం పూర్తయింది. ఫిబ్రవరికి మొత్తం పూర్తి చేసే టార్గెట్ పెట్టారు. జిల్లాలో గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ధవళేశ్వరంలో సీఎన్‌జీ మదర్ స్టేషన్ నిర్మాణానికి 1.15 ఎకరాల భూమికి విలువ కట్టి కలెక్టర్ సీసీఎల్‌ఏకు ప్రతిపాదన పంపించారు. బొమ్మూరులో సీఎన్‌జీ ఆన్‌లైన్ స్టేషన్ కోసం 22 సెంట్ల స్థలం పరిశీలనలో ఉంది. పీఎం సూర్యఘర్ యోజన కింద 50,094 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 9660 దరఖాస్తులు వచ్చాయి. 246 ఇనస్టలేషన్ అయ్యాయి.జిల్లాలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్ 5021.33 ఎకరాలు ఉంది.ఎండోమెంట్‌కు సంబంధించి 427.26 ఎకరాల విషయంలో 27 కేసులున్నాయి.

# కృష్ణంపాలెంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కృష్ణంపాలెంలో క్రిస్మస్ సభలో మాట్లాడుతున్న సువర్ణరాజు

దేవరపల్లి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): మానవాళి మనుగడకు క్రీస్తు బోధనలు ఎంతో మార్గదర్శకంగా నిలుస్తాయని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సువర్ణరాజు అన్నారు. కృష్ణంపాలెంలో శుక్రవారం సాయంత్రం బీఆర్ అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సువర్ణరాజు మాట్లాడుతూ ఎందరో అభాగ్యులకు, దివ్యాంగులకు ఆశ్రయం కల్పించి సేవలందిస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకురాలు డి.శ్యామలాదేవిని ఆయన అభినందించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ జువ్వల శ్యామ్‌సుందర్, డేవిడ్ ఫ్రాన్సిస్, ఆనంద్‌స్వరూప్, జనసేన నాయకులు మాధవరపు వెంకటేశ్వరరావు, పసుపులేటి శివనాగప్రసాద్, జాజిమొగ్గల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రాజగోపాల్ మృతి తీరని లోటు



రాజగోపాల్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయులు

ఉండ్రాజవరం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి అయినపర్తి రాజగోపాల్ మృతి ఉపాధ్యాయులకు తీరని లోటని మండలంలోని సూర్యారావుపాలెం హైస్కూల్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గురువారం తణుకులో గుండెపోటు మృతి చెందిన రాజగోపాల్‌కు సంస్మరణ సభ సూర్యారావుపాలెం హైస్కూలులో శుక్రవారం ఏర్పాటు చేశారు. సూర్యారావుపాలెం ప్రధానోపాధ్యాయులుగా మంచి సేవలు అందించారని ఉపాధ్యాయులన్నారు. రాజగోపాల్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెండే లలితకుమారి, హెచ్ఎం జాన్ ప్రకాష్, ఉపసర్పంచ్ నందిన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని పలువురు ఉపాధ్యాయులు రాజ్‌గోపాల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# గోదారిలో ఇసుక తోడేళ్లు



- బ్రిడ్జిల చెంత ఇసుక తవ్వుతున్న 2 బోట్లు సీజ్
- ఇసుక ఓవర్‌లోడ్‌తో 5 లారీలకు అపరాధ రుసుం

నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జిల వద్ద ఇసుక తవ్వకాలు జరుపుతున్న బోట్లను సీజ్‌చేసిన టాస్క్‌ఫోర్సు అధికారులు

కొవ్వూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా గోదావరి వంతెనల మధ్యలో ఇసుక తవ్వకాలు జరుపుతున్న 2 బోట్లను టాస్క్‌ఫోర్సు అధికారులు సీజ్‌చేసి కేసు నమోదుచేశారు. కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జి, హేవలాక్ బ్రిడ్జి (పాత రైలువంతెన)లవద్ద శుక్రవారం టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ జి.పరమేష్, ఏజీఆర్‌బీ ఏఈ జి.మణికంఠరాజు, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ శైలజ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బ్రిడ్జిల మధ్య 300మీటర్ల దూరంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపడుతున్న రెండు బోట్లను సీజ్ చేశారు. ఏజీఆర్‌బీ ఏఈ జి.మణికంఠరాజు ఫిర్యాదు మేరకు బోటు యజమానులపై పట్టణ ఎస్‌ఐ జగన్మోహనరావు కేసు నమోదు చేశారు. ఇటీవల రాజమహేంద్ర వరం, కొవ్వూరు వైపు 20బోట్లను సీజ్‌చేసి బోటు యజమానులపై కేసు నమోదు చేశారు. ఇక నుంచి అలా చేస్తే కఠినచర్యలు ఉంటాయని జేసీ హెచ్చరించినా బోటు యజమానుల్లో మాత్రం మార్పురాలేదు. బ్రిడ్జిల మధ్య యథేచ్ఛగా తవ్వేస్తున్నారు.

## 5 లారీలకు రూ.72,374 ఫైన్

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఓవర్‌లోడ్ వేసుకుని ఇసుక రవాణా చేస్తున్న 5 లారీలకు టాస్క్‌ఫోర్సు బృందం రూ.72,374లు అపరాధ రుసుములు విధించారు. కొవ్వూరు పట్టణం వాడపల్లి రోడ్‌లో ఎరినమ్మ ఇసుక ర్యాంపు వద్ద శుక్రవారం కొవ్వూరు సబ్ డివిజన్ శాండ్ టాస్క్‌ఫోర్సు బృందం కొవ్వూరు ఎంవీఐ కె. శివప్రసాద్, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, టాస్క్‌ఫోర్సు ఏఎస్‌ఐ జి.శ్రీనివాస్ ఇసుక లారీలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అదనపు లోడ్ చేసుకున్న 5 లారీలను గుర్తించి అపరాధ రుసుములు విధించినట్లు టాస్క్‌ఫోర్సు అధికారులు తెలిపారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో లోక్‌అదాలత్ జరుగుతుందన్నారు.



# పుష్పాలదరహో..

## పూల కడియంలో పురివిప్పి నాట్యం చేస్తున్న సీజనల్ పుష్పాలు



కడియం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శీతగాలి తగలగానే రంగురంగుల పూలు, అందమైన హోయలు ఒలక బోస్తూ కనువిందు చేసే సుందర దృశ్యాలకు నెలవుగా మారింది పూల కడియం. శీతాకాలం రాగానే ఇక్కడుండే ప్రతీ మొక్క పూలతో పలకరించి పులకరిస్తోంది. వందలాది రకాల పూల మొక్కలు వివిధ రంగుల్లో విరబూస్తూ కాంతులీనుతాయి. సరికొత్త రకాల పూల సుగంధ పరిమళాలు వెదజల్లు తూ పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. మంచుబిందువు పడగానే ఆకులే పుష్పాలుగా మారే పాయించిటియాలు, అరచేతి పరిమాణంలో విచ్చు కుని ఔరా అనిపించే గ్లాడియేటర్‌లు, పాము పడగలా గాలికి స్వైర విహారం చేసే స్వాతోఫైలం, అంథోరియం పూలమొక్కలు మేరీగోల్డ్ బంతి పూలు, మినీ ఆస్టర్స్, బిగోనియాలు, వింకారోజియా, సాల్వియా, దయంతస్, డాలియాలు, లింక్‌రోజ్, జనీయా, ఆర్కిడ్స్, వంటి కోకొల్లలు మొక్కలు అందంగా విచ్చుకుని చూపరులను ఆకట్టుకుంటాయి. శీతాకా లం రాగానే కడియం పరిసర ప్రాంతా ల్లో ఎటుచూసినా చక్కగా విచ్చుకున్న పూలమొక్కలు, గుంపులు గుంపులుగా అందంగా దర్శనమిస్తాయి. మనం ఒకటి, రెండు రకాల మొక్కలు చూస్తేనే అబ్బుర పడిపోతాం. అలాంటిది వందలాది రకాల మొక్కలు లక్షల సంఖ్యలో కొలువుతీరి కబుర్లాడుకుంటుంటే చూడతరమా. అందుకే ధనుర్మాసం వచ్చిందంటే కడియం నర్సరీలన్నీ పర్యాటకులు, వనప్రియుల రాకతో కళకళలాడుతుంటుంది. దానికితోడు ఈ సీజనల్ పుష్పాల రాక కాలంలోనే క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వంటి పండుగలు రావడంతో కడియం నర్సరీలు పర్యాటకులతో కళకళలాడుతుంటాయి. నర్సరీ రైతులు అక్టోబరు మాసం నుంచే ఈ సీజనల్ పుష్పాల మొక్కల తయా రీలో నిమగ్నమవుతారు. మొక్కల తయారీతోపాటు వీటిని ఒకే క్రమంలో ఉంచి చూడముచ్చటగా తీర్చిదిద్దుతారు. ఇలా ఈ కాలంలో సీజనల్ పుష్పాలదే ప్రత్యేక స్థానంగా చెప్పవచ్చు.

## నేడు గోదావరి మాతకు మహా నీరాజనం

కొవ్వూరు, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): మార్గశిర పూర్ణిమ సందర్భంగా అఖండ గోదావరి మాతకు శనివారం మహా నీరాజనం అందజేస్తున్నట్టు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు తెలిపారు. శనివారం సాయంత్రం గోష్పాదక్షేత్రంలో గోదావరి మాత ఆలయం వద్ద అష్టోత్తర పూజా కార్యక్రమాల అనంతరం మహా నీరాజనం అందించనున్నట్టు చెప్పారు.

# భూ సమస్యలు పరిష్కరించుకోండి

- కొవ్వూరు తహశీల్దార్ దుర్గాప్రసాద్
- గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
- సమస్యలపై రైతులు, గ్రామస్థుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ



నందమూరులో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహశీల్దార్ దుర్గాప్రసాద్

కొవ్వూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) :రెవెన్యూ సదస్సులు వినియోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్ అన్నారు. కొవ్వూరు మండలం నందమూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. 1బి అడం గల్ కాపీలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రైతులు రీసర్వేపై సందేహాలను వ్యక్తం చేయడంతో తహశీల్దార్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంటిపూడి గంగభవాని, ఆర్ఐ బి.విశ్వేశ్వరరావు, సర్వేయర్ కృష్ణకుమార్, వీఆర్వోలు పృథ్వీరాజు, పోసిబాబు, రైతులు పాల్గొన్నారు.

**తాళ్లపూడి:** మండలంలోని అన్నదేవరపేటలో జరిగిన సదస్సులో తహశీల్దార్ బి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సులో 8 మంది ఫిర్యాదులు అందించారని, వీటిలో తమ పొలాలు సర్వే కోసం 6, అడంగల్‌లో సవరణలకు 2 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ టి.రామకృష్ణ, ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్‌వోలు నాగేశ్వరరావు, సంజీవరావు, లీలావతి, సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**చాగల్లు:** బ్రాహ్మణగూడెంలో జరిగిన సదస్సుకు ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు విచ్చేసి మాట్లాడారు. భూవివాదాలు పరిష్కరించి, భూఆక్రమణలు అరికట్టడం, రీసర్వేలో జరిగిన లోపాలను సరిచేయడం లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలను సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా భూరీసర్వే కోసం ఒక ఫిర్యాదు వచ్చింది. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మెరికమ్మ, డీటీ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గారపాటి కాశీవిశ్వనాథం, పత్తిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం:** మండలంలోని కాల్ధరి గ్రామం లో జరిగిన సదస్సులో 2 ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో భూమికి సంబంధించిన సమస్య ఒకటి, తక్షణమే పరిష్కరించినట్లు తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**గోపాలపురం:** మండలంలోని చిట్యాల గ్రామంలో సచివాలయం వద్ద జరిగిన సదస్సులో 17 మంది నుంచి తహశీల్దార్ అజయ్‌బాబు వినతులు స్వీకరించారు. భూసమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని, సదస్సులో వచ్చిన వినతులు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ ఎం.తులసి, వీఆర్వో శ్రీను, టీడీపీ నాయకులు గద్దె హరిబాబు, నూతంగి దొరబాబు, వేగి సుధాకర్ పాల్గొన్నారు.

**దేవరపల్లి:** మండలంలో చిన్నాయిగూడెంలో పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సదస్సులో రైతులు భూసమస్యలపై తహశీల్దార్‌కు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా రైతు చిలకా రాజేష్ మాట్లాడుతూ గ్రామంలో 20మంది రైతులు చెందిన 124 ఎకరాల భూమి 1/2 సర్వే నెంబర్‌లో ఉందని, ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదని, జిల్లా సర్వేయర్‌లతో కూడా సర్వే చేయించామని చెప్పారు. ఈ భూమిపై ఉన్న 22ఏ రెడ్‌మార్కును తొలగించి సబ్‌డివిజన్ చేయాలని తహశీల్దార్‌కు విన్నవించారు. తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 126 ఎకరాల్లో ఉన్న రైతులంతా సర్వేకు సహకరిస్తే ఎవరి భూమి వారికి సర్వే చేసి సబ్ డివిజన్ చేస్తామన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను రైతులు, గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ డిల్లేశ్వరరావు, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, విలేజ్ సర్వేయర్ భార్గవి, వీఆర్వో యూ.పద్మ, ఎండోమెంట్ అధికారి మోహన్‌వంశీ, టీడీపీ నాయకుడు పిన్నమనేని సత్యనారాయణ పాల్గొన్నారు.

**పెరవలి:** తీపర్రులో నిర్వహించిన సదస్సుకు అడంగల్‌లో పేరు మార్పు, పాసుబుక్ కోసం 5 ఫిర్యాదులు వచ్చాయి. సదస్సు ప్రారంభానికి ముందు తహశీల్దార్ అచ్యుతకుమారి ఎస్సీ కాలనీల్లో పర్యటించి ఈ సదస్సు ప్రాధాన్యత వివరించారు. ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా సదస్సుకు వచ్చి ఫిర్యాదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సజ్జాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ పెచ్చెట్టి రాంబాబు, మండల సర్వేయర్ శేషుకుమార్, ఆర్ఐ పావని, గ్రామస్థులు కంటిపూడి సూర్యనారాయణ, సింహాద్రి సత్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు.

**నల్లజర్ల:** పోతవరంలో జరిగిన సదస్సులో 22మంది రైతులు తమ సమస్యలను అధికారులకు వివరించారు. వీరిలో 15మంది రైతులు పట్టాదారు పాస్‌బుక్ రాలేదని, తమ స్వంత భూమి ఉన్న 22ఏ సెక్టార్‌లో పెట్టారని, వాటిని 22ఏ నుంచి తొలగించాలన్నారు. మిగిలిన వారు భూవిస్తర్ణంలో లోపాలు ఉన్నాయని సర్వే చేసి తమ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణారావు మాట్లాడుతూ భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, రైతులు అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఏలేటి సత్యనారాయణ(జేడి), డీటీ శాంతిప్రియ, వీఆర్వో సురేష్ పాల్గొన్నారు.



అన్నదేవరపేటలో అర్జీ అందిస్తున్న రైతు



బ్రాహ్మణగూడెంలో మాట్లాడుతున్న హరిబాబు



చిట్యాలలో ఫిర్యాదు అందజేస్తున్న దృశ్యం



చిన్నాయిగూడెంలో వినతిపత్రం అందజేస్తున్న రైతు



తీపర్రులో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్

# సుస్థిరాభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాలి

- ఏపీఎస్ఐఆర్‌డీ డిప్యూటీ డైరెక్టర్ జీవీ రమణ
- పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులకు ముగిసిన శిక్షణ




ఉండ్రాజవరం సమావేశంలో మాట్లాడుతున్న డీడీ రమణ

ఉండ్రాజవరం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీలు సుస్థిర అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకోవాలని ఏపీఎస్ఐఆర్‌డీ డిప్యూటీ డైరెక్టర్ జీవీ రమణ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతుల్లో శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీ 2025-26 ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. పంచాయతీలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే దిశగా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పేదరికం లేని మెరుగైన జీవనం, ఆరోగ్యవంతమైన, హరిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని డీడీ రమణ వివరించారు. హరిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో తొమ్మిది థీమ్స్‌కు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీఎస్ రామారావు, ఈవోపీఆర్డీ కేఎస్ఆర్ ఆంజనేయశర్మ, సీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, ఏఈలు దుర్గాభవాని, ఏడుకొండలు, ఎమ్ఆర్‌పీ కె.ప్రకాశ్,వెలుగు ఏపీఎమ్ బాలకోటయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కొవ్వూరు:** కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణా తరగతులు ముగిసాయి. శుక్రవారం మండలంలోని చిడిపి, కుమారదేవం, ఆరికిరేవుల, పెనకనమెట్ట, ధర్మవరం గ్రామాలకు చెందిన అధికారులకు రెండో రోజు సుస్థిర అభివృద్ధిపై శిక్షణను అందజేశారు. ఎంపీడీవో కె.సుశీల, సామర్లకోట ఈటీసీ ఎం.చక్రపాణి, ఏలూరు డీపీఆర్‌సీ ప్రసంగిరాజు, ఈవోపీఆర్డీ కె.ఉమా మ హేశ్వరశర్మ శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంటు కేఏవీ ఎస్ ప్రసన్నకుమార్, ప్రభుత్వ మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

**తాళ్లపూడి:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా లింక్ ఆఫీసర్ చక్రపాణి, డీపీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ జి.ప్రసంగిరాజు పాల్గొని మాట్లాడుతూ 2030నాటికి ప్రభుత్వం నిర్దేశించిన 9లక్ష్యాలను 17గోల్స్‌ను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఈవోపీఆర్డీ వీరన్న, ఏపీఎం మంగాయమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

**చాగల్లు:** సానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.శ్రీదేవి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, మండలాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు సాధించే విధంగా గ్రామాల అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్సుపర్సన్‌లుగా ఏఈపీఆర్ నరేంద్ర, ఈవోఆర్‌డీ శ్రవణ్‌కుమార్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ తిలక్, ఏపీఎం శ్రీనివాసు పాల్గొన్నారు.

**గోపాలపురం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమ శుక్రవారం ముగిసినట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో టీఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. శిక్షణా తరగతులకు మండలంలోని ఆయా శాఖల నుంచి సుమారు 89మంది హాజరైనట్టు తెలిపారు.



కొవ్వూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో సుశీల



చాగల్లు: శిక్షణలో పాల్గొన్న అధికారులు



గోపాలపురంలో శిక్షణ పొందిన సిబ్బంది, అధికారులు



తాళ్లపూడిలో శిక్షణ పొందిన సిబ్బంది, అధికారులు

## ఘనంగా హనుమద్ వ్రతాలు



హనుమంతుడికి పూజలు

కొవ్వూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): హనుమద్ వ్రతాల సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణ, మండలంలోని పలు ప్రాంతాల్లో ఆంజనేయస్వామి ఆలయాలను సుందరంగా అలంకరించారు. గోష్పాదక్షేత్రంలోని సుందరేశ్వరస్వామి, టాక్సీస్టాండ్‌లోని అభయాంజనేయస్వామి, కోర్టు సమీపంలోని న్యాయ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాల్లో తమలపాకులతో పూజలు చేశారు. అనంతరం భక్తులు హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు.

## టీడీపీ నాయకుడు రత్నాజీ మృతికి సంతాపం



రత్నాజీ(ఫైల్)

గోపాలపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గోపవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మేన్ని రత్నాజీ బుధ వారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి గ్రామంలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు మండల రాజకీయాల్లో పట్టుసాధించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వైస్ ఎంపీపీగా పనిచేశారు. ఈయన భౌతిక దేహాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు సందర్శించి నివాళులర్పించారు. పలువురు టీడీపీ నాయకులు నివాళులర్పించారు.

## నేడు నీటి సంఘం ఎన్నికలు

గోపాలపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం జరగనున్న నీటిసంఘాల ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 11చోట్ల నీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 2566 మంది ఈ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోనున్నట్టు సమాచారం.

## భారీ అన్నసమారాధన



దేవరపల్లి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో శ్రీవల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాత్రు భీమరాజు, ఓరుగంటి లక్ష్మిపతిరాజు,జల్లు రాంబాబు, ఏవీవీఎస్ నారాయణ, తదితరుల పాల్గొన్నారు.

## ఎర్రకాలువను ఆధునీకరించాలి

### కేంద్రానికి ఎంపీ పురందేశ్వరి విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎర్రకాలువ రిజర్వాయర్ ప్రాజెక్టు ఎత్తిపోతలను పటిష్ట పరచి, డ్రైనేజీని మెరుగుపరచి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రాజెక్టును ఆధునికీకరిస్తే, వరదల వల్ల వ్యవసాయ, ఇతర నష్టాలను ఆపగలమని, దీనికి కేంద్రం సహకరించి నిధులు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లోక్‌స్పీకర్ ఓ బిర్లాకు 377 రూల్ ప్రకారం వినతిపత్రం ఇచ్చి, రికార్డు చేయించినట్టు చెప్పారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని కొంగువారిగూడెంలో కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువగా పిలిచే ఈ ప్రాజెక్టు 1976లో ప్రారంభమైనప్పటి నుంచి కీలకమైన జలవనరుగా ఉందని, 24,700 ఎకరాల ఆయకట్టుకు ఉపయోగపడుతుందన్నారు. మొత్తం 185 కిలోమీటర్ల మేర ఈ కాలువ ప్రవహించి, ఉప్పుటేరులో కలిసే ఈ కాలువపై ప్రాజెక్టు నిర్మించారన్నారు. ఇందులో 2.73 కిలోమీటర్ల పొడవైన ఎర్త్‌డ్యామ్, స్పిల్వే రెగ్యులేటర్, కాలువల నెట్‌వర్కు కూడిన వ్యవస్థ ఉందని చెప్పారు. 2018లో వచ్చిన తుపాన్, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఈ ప్రాజెక్టులోని మౌలిక సదుపాయాల లోపాలు బయటపడ్డాయని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

## 108 కలశాలతో ఊరేగింపు

దేవరపల్లి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో అభయాంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 108 కళశాలతో భక్తులు పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్తూ గ్రామంలోని అన్ని దేవాలయాలను దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ విగ్రహానికి 108 కళాశాలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక హోమాలు, పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గడ్డి ట్రాక్టర్ దగ్ధం



గోపాలపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. స్థానికుల వివరాల మేరకు శుక్రవారం ఉదయం చిన్నాయిగూడెం నుంచి వాదాలకుంట గ్రామానికి గడ్డిలోడుతో ట్రాక్టర్ వస్తుండగా వాదాలకుంట, వేదుళ్లకుంట గ్రామాల మధ్య ఉన్న సచివాలయం వద్దకు వచ్చేసరికి విద్యుత్ వైర్లు తగిలి మంటలు సంభవించాయి. దీంతో గడ్డితో పాటు ట్రక్కు కాలిపోయింది.

### సాయంత్రం 4.30 గంటలకు

## సర్వసభ్య సమావేశం

నల్లజర్ల, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల సర్వ సభ్య సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బంకా జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం సాయంత్రం 4.30గంటలకు ప్రారంభించారు. ఆఫీసు పనివేళ మరో అరగంటలో ముగియనున్న వేళ సమావేశం నిర్వహించడంతో పూర్తిస్థాయిలో అధికారులు గైర్హాజరయ్యారు. కొద్దిమందిగా ఉన్న అధికారులతో సమావేశం నిర్వహించి మమ అనిపించారు.

### అనాథాశ్రమానికి

## నిత్యావసరాల అందజేత

కొవ్వూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): దేవేక్షి చిడిపి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జియోన్ దివ్యాంగుల అనాథాశ్రమానికి రూ.21 వేల విలువైన నిత్యవసరాలను అందజేశారు. మంతెన గ్రూప్ చైర్మన్ మంతెన శ్రీనివాసరాజు పుట్టినరోజు సందర్భంగా బాబు టీమ్ సభ్యులు ఆశ్రమంలోని 70 మంది పిల్లలకు అవసరమైన దుప్పట్లు, పండ్లు, పెన్సిల్స్ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అబెద్నెగో, కిషోర్, ప్రభాస్, బాబు టీమ్ సభ్యులు పాల్గొన్నారు.